Sharp News
తెలుగు జాతీయ దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి
V.V. Sharma, Editor - Mob No: 8466099201

శనివారం, ఏప్రిల్ 12, 2025 వెల: 5 రూ/.
సంపుటి: 12 సంచిక: 125, పేజీలు - 08

# షార్ప్ న్యూస్

జాతీయ తెలుగు దినపత్రిక
ఎడిటర్ : వూటుకూరు వేంకటేశ్వర శర్మ

విలేకరులు కావలెను
(Part Time/Full Time)
రెండు తెలుగు రాష్ట్రాల్లోని జిల్లాలు, అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాలకు విలేకరులు కావలెను
అర్హతలు : తెలుగులో రాయడం రావాలి. సమాజం మీద అవగాహన ఉండాలి.
Send your Resumes to : Whats app No: 8985483063 (Don't call)
mail id :sharpnews2012@gmail.com

CIRCULATED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISAKHAPATNAM, NELLORE

# ఫ్యూచర్‌సిటీ వరకు మెట్రో

## - అధికారులకు రేవంత్‌రెడ్డి ఆదేశాలు

**హైదరాబాద్** ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో సేవలను విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్లో మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు అధికారులు వివరించారు.ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవెలప్మెంట్ యూనివర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేరకు మెట్రో



విస్తరించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా

2లో..



# పిచ్చి పోస్టులు పెడితే..
# అదే చివరి రోజు

## - ఏపీ సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్

అమరావతి (షార్ప్ న్యూస్): సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తే వాళ్ళకి అదే చివరి రోజు అవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వార్నింగ్ ఇచ్చారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమానులో జరిగిన మహాత్మ జ్యోతీరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి అక్కడి ప్రజావేదిక సభలో మాట్లాడారు. సోషల్ మీడియా నేరస్తులకు అడ్డాగా మారింది. సోషల్ మీడియా ద్వారా ఎవరి వ్యక్తిత్వ హననం



చేసినా సహించేది లేదన్నారు చంద్రబాబు. పిల్లలను మంచి పౌరులుగా తల్లిదండ్రులు తీర్చిదిద్దాలి. తప్పు చేసిన వాళ్ల విషయంలో చంఢశాసనుడిగా ఉంటానని వార్నింగ్ ఇచ్చారు. వివేకానంద రెడ్డిది గుండెపోటు అని మొదట

2లో..

# ఢిల్లీలో గాలి దుమారం

2లో..

## - 15 విమానాల దారి మళ్లింపు



# రేవంత్ 10 వేల కోట్ల స్కామ్ : కేటీఆర్ తీవ్ర ఆరోపణలు

- పర్యావరణ విధ్వంసమే కాదు, బడా ఆర్థిక మోసం
- కీలక సూత్రధారి సీఎం రేవంత్ రెడ్డి
- ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిబిలిటీ కోల్పోయింది
- స్కామ్ పై విచారణ జరిపించాలి

**హైదరాబాద్, షార్ప్ న్యూస్** : హైదరాబాద్ లోని హెచ్‌సీయూ భూముల్లో పర్యావరణ విధ్వంసమే కాదు... రూ.10 వేల కోట్ల బడా ఆర్థిక మోసం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ భూ కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ, సూత్రధారి, పాత్రధారి అంతా రేవంత్ రెడ్డియే అని తీవ్ర ఆరోపణలు చేశారు. భూయాజమాన్య హక్కులు ఎవరివో తెలుసుకోకుండానే పది వేల కోట్ల లోన్ ఇచ్చిన ఐసిఐసిఐ బ్యాంకు తన క్రెడిబులిటీని కోల్పోయిందన్నారు

2లో..



# భూములపై కేటీఆర్ పూటకో డ్రామా

## - పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కౌంటర్

హైదరాబాద్, షార్ప్ న్యూస్ : పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ ఆస్తుల దోపిడీపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. ఎన్ని ఎకరాల అడవులు నాశనం చేశారు. హెచ్‌సీయూ భూములపై ఎందుకు రోజుకో డ్రామా ఆడుతున్నాడు? ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తూ అసత్యాల ప్రచారం చేస్తున్న కేటీఆర్ ఇప్పటికైనా నిజాలు చెప్పాలి. అత్యంత విలువైన ప్రభుత్వ భూములను మీ వర్గీయులకు కట్టబెట్టిన సంగతి నిజం కాదా? జీహెచ్ఎంసీ పరిధిలో పదివేల ఎకరాలకుపైగా భూములను అమ్మిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదే. రియల్ ఎస్టేట్ వ్యాపారుల్ని పోషించేందుకు వర్సిటీ భూముల్లోనే రోడ్లు వేసిన దిక్కుమాలిన

2లో..



# తమిళనాడులో పొలిటికల్ ట్విస్ట్ !

## - ఎన్డీఏలోకి అన్నా డీఎంకే

చెన్నై, షార్ప్ న్యూస్ బ్యూరో ఎన్నికలకు ముందు తమిళనాడు రాజకీయాలు కొత్త ట్విస్ట్ కనిపించింది. తమిళనాడు అసెంబ్లీకి మరో ఏడాదిలోనే ఎన్నికలు ఉండటంతో, అన్నాడీఎంకే మళ్లీ ఎన్డీఏలో చేరింది. చెన్నైలో పర్యటిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పళనిస్వామి మధ్య చర్చల తర్వాత పొత్తు విషయాన్ని ప్రకటించారు. తమ కూటమి





# విద్యార్థుల వేటలో పడి... చదువులు గాలికి !

- పాఠాలకు ఫుల్ స్టాప్ పెట్టిన కార్పొరేట్ స్కూళ్లు
- చదివేది సిటీలో... పరీక్ష రాసేది సత్తుపల్లిలో
- విద్యా వ్యవస్థ పరువు తీస్తున్న కాలేజీలు
- ర్యాంకుల కోసం పీల్చిపిప్పి చేస్తున్న కార్పొరేట్లు

2లో..




### రూపాయి ఖర్చు లేకుండా

# ఇంటి పట్టా

## - మంగళగిరి పట్టాల పంపిణీలో మంత్రి లోకేష్



**(మంగళగిరి, షార్ప్ న్యూస్ ):** వచ్చే వారం నుంచి మంగళగిరిలో ఇంటి పట్టాలను ఒక్క రూపాయి ఖర్చు లేకుండా రిజిస్టర్ చేసుకోవచ్చని చెప్పారు విద్యా, ఐటీ మంత్రి నారా లోకేష్. రెండేళ్ల తర్వాత ఈ పట్టాలను అమ్ముకునే హక్కు కూడా ప్రజలకు కల్పిస్తామని చెప్పారు. ఇకపై ఎవరికీ డబ్బు ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మంగళగిరిలో మన ఇల్లు-మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా



# సాయిరెడ్డికి బీజేపీ బంపరాఫర్ !



**(అమరావతి, షార్ప్ న్యూస్ బ్యూరో)** దక్షిణాదిలో అంతగా పట్టులేని బీజేపీ ఈసారి బలం పెంచుకునేందుకు ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో కాస్త మెరుగైన సీట్లు సాధించింది. కర్ణాటకలో అధికారం కోల్పోయినా, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో ఈసారి అక్కడ విజయం ఖాయమని బీజేపీ నమ్ముతోంది. అటు తమిళనాడులో అన్నా డీఎంకేతో కలసి పొత్తును గురువారం నాడే ఖరారు చేసింది. ఇక ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వమే కొనసాగుతోంది. అయినప్పటికీ సొంతంగా బలం పెంచుకోవాలని కమలం పార్టీ ప్రయత్నాలు ప్రారంభించింది. అందులో భాగంగా ఏపీ కేంద్రంగా జాతీయ స్థాయి వరకు పదవుల ఖరారులో కొత్త ప్రణాళికలు అమలు చేస్తోంది. ఏపీలో ప్రస్తుతం పరిస్థితులను తమకు అనుకూలంగా మలచుకోవాలని భావిస్తోంది. కొత్త ఎత్తులతో సిద్ధమవుతోంది. వైసీపీలో ముఖ్య నేతగా వ్యవహరించిన మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. తాను ఏ పార్టీలో చేరడం లేదనీ, వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించారు. జగన్ కోటరీ అంటూ వైసీపీ ముఖ్య నేతలను టార్గెట్ చేసారు. జగన్ హయాంలో అక్రమాలు జరిగాయనే ఆరోపణల వేళ.. మద్యం, కాకినాడ పోర్టులో పార్టీలోని ముఖ్యుల పేర్లను ప్రస్తావిస్తూ కీలక వ్యాఖ్యలు చేసారు. అనూహ్యంగా రాజ్యసభ సభ్యత్వానికి సాయిరెడ్డి రాజీనామా చేసి షాకిచ్చారు. అయితే విజయ్ సాయిరెడ్డికి బీజేపీ నుంచి బిగ్ ఆఫర్ వచ్చినట్లు సమాచారం. ఈ వ్యవహారం ఇప్పుడు కూటమిలో ఆసక్తికర చర్చగా మారింది.

### మళ్ళీ రాజకీయాల్లోకి సాయిరెడ్డి ?

విజయ్ సాయి రెడ్డి మళ్ళీ యాక్టివ్ పాలిటిక్స్ లోకి ఎంట్రీ ఇస్తున్నట్టు సమాచారం అందుతోంది. వైసీపీకి రాజీనామా చేసే సమయంలోనే సాయిరెడ్డి బీజేపీ నేతలతో టచ్ లోకి వెళ్లారనే ప్రచారం సాగింది. ఢిల్లీ కేంద్రంగగా సాయిరెడ్డి బీజేపీ లోకి ఎంట్రీ ఇవ్వటానికి రంగం సిద్దమైనట్లు పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది.ఏపీలో సాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం తిరిగి బీజేపీ నుంచి ఆయనకే కేటాయించనున్నట్లు చెబుతున్నారు. ఈ స్థానం బీజేపీకి దక్కేలా ఇప్పటికే కూటమిలో నిర్ణయం జరిగింది. వైసీపీ ఎంపీ ఆర్ క్రిష్ణయ్య రాజీనామా చేసి తిరిగి బీజేపీ నుంచి ఎన్నికైనట్టే సాయిరెడ్డి విషయంలో జరగనుందని ఢిల్లీలోని బీజేపీ నేతల సమాచారం. అయితే, సాయిరెడ్డి కూటమి పార్టీల్లో చేరికపై టీడీపీ నుంచి అభ్యంతరం వ్యక్తం అవుతున్నట్లు చెబుతున్నారు.వైసీపీలో నెంబర్ టూగా ఉండి,తమను ఇబ్బంది పెట్టిన సాయిరెడ్డికి అవకాశం ఇవ్వొద్దని సూచించినట్లు అప్పట్లోనే బీజేపీ నేతల మధ్య అంతర్గతంగా డిస్కషన్ నడిచింది. దీంతో, కొంత కాలం ఆగి నిర్ణయం తీసుకునేలా సాయిరెడ్డి ముందుగా రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.ఇప్పుడు రాజ్యసభ సీటు భర్తీకి నోటిఫికేషన్ విడుదలవ్వబోతోంది.ఈ సమయంలో బీజేపీ తిరిగి సాయిరెడ్డికే అవకాశం ఇస్తారని అంటున్నారు. సాయిరెడ్డిని బీజేపీలో చేర్చుకోవడం ద్వారా ఏపీలో భవిష్యత్ రాజకీయాల పైన ఆ పార్టీ నేతలు స్పష్టమైన వ్యూహంతో ఉన్నట్లు కనిపిస్తోంది. సాయిరెడ్డి బీజేపీ నుంచి రాజ్యసభకు తిరిగి వెళ్తారా.. లేక, రాజకీయాలకు దూరంగానే ఉంటానన్న మాటకు కట్టుబడి ఉంటారా అన్నది మరికొన్ని రోజుల్లో తేలనుంది.

## మళ్ళీ శ్రీరామ రాజ్యం కావాలి : సీఎం చంద్రబాబు



ఒంటిమిట్ట, షార్ప్ న్యూస్ ప్రతినిధి : కడప జిల్లాలోని ఒంటిమిట్టలో జరిగిన సీతా రామ కళ్యాణ మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. శ్రీరామ రాజ్యాన్ని మళ్ళీ స్థాపించాలనే తపన తనదని, ప్రజలంతా శ్రీరాముడు చూపించిన నీతి, ధర్మ మార్గాన్ని అనుసరించి జీవించాలని ఆకాంక్షించారు. కళ్యాణ వేదిక దగ్గర సీతారాముల కళ్యాణం చూసేందుకు భారీగా తరలివచ్చిన భక్తులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు. శ్రీరాముడు ఒక వాగ్దానాన్ని ఎలా నిలబెట్టుకోవాలో, తండ్రి ఆజ్ఞను ఎలా విధిగా పాటించాలో, కుటుంబ బంధాలను ఎలా పరిపూర్ణంగా పోషించాలో తెలియజేశారని సీఎం అన్నారు.“తిరుమలలో గోవింద నామం ప్రతిధ్వనిస్తున్నట్టుగా, ఒంటిమిట్టలో ‘జై శ్రీరామ్’ నినాదమే వినిపించాలి. రాష్ట్ర విభజన తర్వాత ఒంటిమిట్టను ప్రధాన పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేయడానికి ఈ ఆలయాన్ని దశాబ్ద కాలం క్రితమే టిటిడికి ఇచ్చినట్టు సీఎం చంద్రబాబు తెలిపారు. తిరుమలలో లాగే ఒంటిమిట్టలో కూడా అన్నప్రసాదం ప్రారంభించాలని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడును కోరారు.ఒంటిమిట్టను పుణ్యభూమిగా మార్చేందుకు ఇక్కడి కొండలపై ఆయుర్వేద మొక్కలను నాటనున్నట్టు చంద్రబాబు తెలిపారు. అలాగే దేవాలయ పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తామని చెప్పారు. తర్వాత టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలతో ఒంటిమిట్టలో అన్నప్రసాదం త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి సవితా, దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో జే.శ్యామల రావు, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, ప్రజాప్రతినిధులు, బోర్డు సభ్యులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రూపాయి ఖర్చు లేకుండా ఇంటి పట్టా

1,030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలు పంచి పెట్టారు మంత్రి. ఇందులో తాడేపల్లి మహానాడు ప్రాంతానికి చెందిన 430 మందికి పట్టాలు అందించారు. 2019లో మంగళగిరిలో పోటీ చేశా. నేనేంటో మీకు తెలియదు. మీ సమస్యలేంటో నాకు అర్థం కాలేదు. దాంతో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఆ తర్వాత కసిగా పనిచేసి మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవాలని భావించా. అలాగే చేశాను. ఎన్టీఆర్ సంజీవని పేరుతో ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించానని మంత్రి లోకేష్ గుర్తు చేశారు. దాన్ని ఇప్పటికీ కొనసాగిస్తున్నామన్నారు. మహిళలకు శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు ఇవ్వడంతో పాటు ఉపాధి కూడా కల్పిస్తున్నామన్నారు. మంగళగిరి ప్రీమియర్ లీగ్ ఏర్పాటు చేసి ఆటలను ప్రోత్సహించాం. ఇలా మంగళగిరిలో 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు లోకేశ్ గుర్తు చేశారు. ఇప్పుడు 300 కోట్ల రూపాయలతో రిటైనింగ్ వాల్, హాస్పిటల్, పార్కులు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సిటీని స్వచ్ఛమైన, అధునాతన నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయని చెప్పారు. మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా. మీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని చెప్పారు మంత్రి నారా లోకేష్.

## ఢిల్లీలో గాలి దుమారం

న్యూఢిల్లీ గత కొన్ని రోజులుగా తీవ్రమైన వేడితో అల్లాడుతున్న దేశ రాజధాని ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారింది. శుక్రవారం సాయంత్రం ఢిల్లీ, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్లోని అనేక ప్రాంతాలలో బలమైన గాలులతో కూడిన దుమ్ము తుపాను సంభవించింది. ప్రతికూల వాతావరణం కారణంగా విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఈదురు గాలుల కారణంగా ఢిల్లీకి రాకపోకలు సాగించే 15 విమానాలను దారి మళ్లించాల్సి వచ్చింది. ఎయిర్ ఇండియా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ భారీ ఉరుములు, ఈదురు గాలుల కారణంగా ఢిల్లీ ఎయిర్ పోర్టు నుంచి విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని తెలిపారు. ఇండిగో మరియు స్పైస్‌జెట్ విమాన సర్వీసులు కూడా వాతావరణం కారణంగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆయా సంస్థలు పేర్కొన్నాయి.దుమ్ము తుపాను కారణంగా పంటలకు, బలహీనమైన నిర్మాణాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# ఫ్యూచర్‌సిటీ వరకు మెట్రో

మెట్రోను మీర్ ఖాన్ పేట వరకు పొడిగించాలని చెప్పారు. అందుకు అవసరం అయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలని సూచించారు.హెచ్ఎండీఏ, ఎఫ్ఎస్డీఏ (ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ)లు సంయుక్తంగా ఈ రూట్ మెట్రో విస్తరణ బాధ్యత తీసుకోవాలని సీఎం అన్నారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి మొత్తం 76.4 కి.మీ.ల విస్తరణకు రూ.24269 కోట్ల అంచనాలతో డీపీఆర్లను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్‌గా ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసింది. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ సమీపంలోనే భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్ నిర్మాణానికి రూపకల్పన చేయాలని సూచించారు. ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారులపై సీఎం సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై దృష్టి సారించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ నగరాన్ని ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌తో అనుసంధానించేలా జాతీయ రహదారికి ప్రతిపాదనలు తయారు చేసి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు (ఎన్‌హెచ్ఏఐ) పంపించాలని సూచించారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులపై సీఎం ఆరా తీశారు. పలు చోట్ల పంటలు ఉన్నాయని, పంట నష్టపరిహారం చెల్లించేందుకు ఎన్‌హెచ్ఏఐ అంగీకరించడం లేదని అధికారులు సీఎంకు వివరించారు. ఔటర్ రింగు రోడ్డు నుంచి రీజినల్ రింగు రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, ఆర్ఆర్ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న రహదారుల విస్తరణపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం అన్నారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి పోస్టులు పెడితే.. అదే చివరి రోజు

జరిగిన ప్రచారాన్ని నమ్మి మోసపోయా. తర్వాత తెలిసింది అది గొడ్డలి పోటు అని. తప్పుడు ప్రచారం చేసినా, తప్పుగా మాట్లాడినా చర్యలు తప్పవు అన్నారు ఏపీ సీఎం చంద్రబాబు. గత ప్రభుత్వ హయాంలో ఎవరూ స్వేచ్ఛగా తిరగలేదు. మా ప్రభుత్వంలో ఇచ్చిన స్వేచ్ఛను ఎవరూ దుర్వినియోగం చేసుకోకండి అని చెప్పారు. రాష్ట్రంలో సుపరిపాలన అందించేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని, నాపైన ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెడతాననే విశ్వాసం ఉందన్నారు సీఎం చంద్రబాబు నాయుడు. మీ ఇంటికి పెద్దకొడుకుగా ఉంటానని చెప్పినట్టే రుజువు చేస్తున్నానని చెప్పారు. చరిత్రలో శాశ్వతంగా నిలిచేపోయే చాలా కొద్ది మంది వ్యక్తుల్లో జ్యోతిరావు పూలే ఒకరు. బడుగు బలహీనవర్గాల ఆరాధ్య దైవం. 198 ఏళ్లయినా ఇంకా పూలే జయంతి జరుపుకుంటున్నామంటే అదే ఆయన మనకు ఇచ్చిన స్ఫూర్తి అన్నారు చంద్రబాబు. పూలే బాటలోనే మాజీ సీఎం ఎన్టీఆర్ రాష్ట్రంలో మహిళా విద్యకు ప్రాధాన్యత ఇచ్చి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. టీడీపీ స్థాపించే వరకు బీసీలకు న్యాయం జరగలేదు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని మొదటగా గుర్తించింది ఎన్టీఆర్. నాతో పాటు ప్రధాని నరేంద్ర మోడీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్... ఇలా అందరం బీసీల కోసం ఆలోచిస్తున్నాం... వారి కోసం పనిచేస్తున్నామని చంద్రబాబు వివరించారు.

### ఆగిరిపల్లిలోనూ అన్నా క్యాంటిన్ :

అందరి ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటిన్లు పెట్టాం. మీ గ్రామంలోనూ త్వరలోనే అన్నా క్యాంటిన్ పెడతామని హామీ ఇచ్చారు ఏపీ సీఎం. డ్వాక్రా సంఘాలు నా మానస పుత్రికలు... లక్ష మంది మహిళల్ని పారిశ్రామిక వేత్తలు చేయాలనుకుంటున్నా. మా అమ్మ కష్టాలు ఎవరికీ కలుగకూడదని దీపం-2 పథకం కింద ఉచితంగా 3 సిలండర్లు ఏడాదికి ఇస్తున్నామని చంద్రబాబు చెప్పారు.

### పార్థసారధికి అండగా ఉంటా

నూజివీడు నియోజవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే వరకు మంత్రి పార్థసారధికి అండగా ఉంటానన్నారు సీఎం చంద్రబాబు. నూజివీడులో జనాభావృద్ధి తగ్గుతోందని, ప్రతి దంపతులు కనీసం ఇద్దరు చొప్పున పిల్లల్ని కనాలని కోరారు. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గత ప్రభుత్వ హయాంలో కోర్టు వివాదాల్లో చిక్కుకుపోయింది. మేము ఆ వివాదాలు త్వరగా పరిష్కారమయ్యేలా చూసి... ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు సీఎం చంద్రబాబు

## భూములపై కేటీఆర్ పూటకో డ్రామా

పాలన మీదే కదా అని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపణలు చేశారు. హెచ్‌సీయూ భూముల విషయంలో అప్పటి ఎన్డీయే ప్రభుత్వం వాజ్ పేయితో కలిసి చంద్రబాబు ఐఎంజీ కంపెనీకి అప్పగించింది. ఆ భూములపై కోర్టులో పోరాడి వైఎస్సార్ రద్దు చేయించారన్న విషయం గుర్తు పెట్టుకోవాలి. ఇప్పుడు అదే భూములపై కేటీఆర్ డ్రామాలు ఆడుతున్నారు. ఐఎంజీ సంస్థతో 30 శాతం ముడుపుల ఒప్పందం కుదుర్చుకొని, అది బెడిసి కొట్టడంతో నానా యాగీ చేస్తున్నట్టు అర్థమవుతోందని పీసీసీ చీఫ్ ఆరోపించారు. ఇవన్నీ బయటపడకముందే తనపై వచ్చిన ఆరోపణల నుంచి తప్పించుకునేందుకు కేటీఆర్ ప్రయత్నిస్తున్నట్టు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు.

### బీఆర్ఎస్ హయాంలోనే వర్సిటీ భూములు మాయం

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో యూనివర్సిటీ భూములను రక్షించడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు పీసీసీ చీఫ్. హెచ్‌సీయూ కు చెందిన 134 ఎకరాలను టీఎన్జీవోలకు అప్పగించినప్పుడు యూనివర్సిటీ భూమి అనే తెలుసుకోలేదా కేటీఆర్? అప్పుడెందుకు నోరు మెదపలేదు? మీరు అనుసరించిన విధానాలే ఈరోజు రాష్ట్రానికి శాపంగా మారాయని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ కంపెనీల యాడ్స్ కంటే ప్రభుత్వ భూముల అమ్మకాల ప్రకటనలే ఎక్కువగా పత్రికల్లో కనిపించాయంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ వేశారు

ఈ భూములు ప్రైవేట్ వారికిచ్చే ఉద్దేశంతో కాకుండా, ప్రభుత్వమే వాటిని రక్షించేందుకు %ు+××జ%తో 10 వేల కోట్ల రూపాయల ఒప్పందం చేసింది. ఈ మొత్తాన్ని రైతుల శ్రేయస్సు కోసం వాడాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు పీసీసీ చీఫ్.

# రేవంత్ 10 వేల కోట్ల స్కామ్

కేటీఆర్. త్వరలోనే ఆ బ్యాంకు కుప్పకూలడం ఖాయమన్నారు. ఈ స్కాంపై సమగ్ర విచారణ జరపాలని కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రధాని మోడీ వెంటనే స్పందించి విచారణకు ఆదేశించి, తన చిత్తశుద్దిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు కేటీఆర్. హెచ్‌సీయూలో జరిగిన పర్యావరణ విధ్వంసంపై దేశమంతా నివ్వెరపోయిందన్నారు మాజీ మంత్రి కేటీఆర్. అక్కడ పర్యావరణ విధ్వంసం, మూగజీవుల ప్రాణాలు మాత్రమే తీయలేదు. పక్కన ఉన్న అటవీ భూములను అడ్డం పెట్టుకుని ఒక అతిపెద్ద ఆర్థిక మోసానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాల్పడిందని ఆరోపించారు. రాత్రికి రాత్రి బుల్డోజర్లను పెట్టి వందల ఎకరాల్లో చెట్లను కూల్చివేసి మూగజీవాలకు నిలువ నీడ లేకుండా చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆరాటం వెనుక, పదివేల కోట్ల రూపాయల స్కాం ఉందని కేటీఆర్ తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం ఆ 400 ఎకరాలు ముమ్మాటికి అటవీ భూమే. రిజర్వ్ ఫారెస్ట్ అని ప్రత్యేకంగా డిక్లేర్ చేయకున్నా అడవులకు ఉండాల్సిన లక్షణాలు ఉంటే యాజమాన్య హక్కులు ఎవరి పేరు మీద ఉన్నా దాన్ని అటవీ భూమిగానే గుర్తించాలని 1996లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అలాంటి భూముల లెక్కలు తీయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు కూడా ఇచ్చింది. 1980 ఫారెస్ట్ కన్జర్వేషన్ యాక్ట్ ప్రకారం అటవీ భూములను తాకట్టు పెట్టే లేదా అమ్మే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు లేదన్నారు కేటీఆర్.

ఓ బీజేపీ ఎంపీ దీనికి పూర్తిగా సహకరించి ట్రస్ట్ ఇన్వెస్ట్మెంట్ అడ్వైజర్ ప్రైవేట్ లిమిటెడ్ అనే బ్రోకర్ కంపెనీకి ఈ కాన్సెప్ట్ చెప్పారు. ఎఫ్ఆర్బీఎంను బైపాస్ చేసి డబ్బులు తీసుకొస్తామని చెప్పి అందుకు కమీషన్ ఇవ్వాలని ఆ కంపెనీ కోరింది. ఆ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.169 కోట్లు లంచం ఇచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ తరువాత బీకన్ ట్రస్టీషిప్ అనే కంపెనీని ముందు పెట్టి మోసానికి పాల్పడ్డారు. సుప్రీంకోర్టు తీర్పు రాగానే రూ.75 కోట్లకు ఒక ఎకరం చొప్పున ఆ 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి బదలాయిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ఒక జీవో ఇచ్చింది. జీవో ఇచ్చారు కానీ ఆ భూమిని ఏలియనైజేషన్ చేయలేదు, సేల్ డీడ్ చేయలేదు, మ్యూటేషన్ కూడా చేయలేదు. అంటే ప్రభుత్వానికి ఆ భూమిపై ఓనర్ షిప్ రాలేదు. టిజిఐఐసికి ఆ భూములపై యాజమాన్య హక్కు లేకున్నా.. తనది కాని భూమిని బ్రోకర్ కంపెనీ మాట విని తాకట్టు పెట్టింది. ఈ మోసానికి టీజీఐఐసీతో పాటు పరిశ్రమల శాఖ సెక్రటరీని కూడా జైల్లో వేయొచ్చన్నారు కేటీఆర్. ఎలాంటి వెరిఫికేషన్ చేయకుండా, భూ యాజమాన్య హక్కులు ఎవరి దగ్గర ఉన్నాయో తెలుసుకోకుండానే ఐసిఐసిఐ బ్యాంకు పదివేల కోట్ల డబ్బులు అప్పు ఇచ్చింది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ప్రకారం కంచె గచ్చిబౌలి ఏరియాలో గజం విలువ రూ.26,900. అంటే 400 ఎకరాలకు రూ.5,239. 84 లక్షలు మాత్రమే. కానీ రెవెన్యూ శాఖ మాత్రం ఆ భూమి విలువ రూ.30 వేల కోట్లు అని చెప్పుకుంది.

ప్రభుత్వం, బ్రోకర్ సంస్థ, ఐసిఐసిఐ బ్యాంకు కుమ్మక్కయి ఆ భూమికి లేని విలువను ఉన్నట్టుగా చూపించి పదివేల కోట్ల లోన్ తీసుకున్నారు. ఎకరం రూ.75 కోట్లు అని జూన్ లో జీవో ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం 5 నెలల తర్వాత మళ్లీ ఇంకో సంస్థతో నవంబర్ 23న కొత్త వాల్యుయేషన్ తీసుకొచ్చింది. ఎకరం రూ.75 కోట్లు కాదు, 52 కోట్లు మాత్రమే అని రిపోర్ట్ తయారు చేశారు. ఈ 5 నెలల కాలంలో ఏం మారింది ? రూ.25 కోట్ల విలువ ఎందుకు తగ్గింది ? ఆ తర్వాత బహిరంగ మార్కెట్లో రిలయబుల్ వ్యాల్యూ అసెస్మెంట్ అని ఎకరాకు రూ.41.6 కోట్లు మాత్రమేనని ప్రభుత్వం ప్రకటించింది. ఇలా ఆ 400 ఎకరాల భూమి విలువను రూ.30 వేల కోట్ల నుంచి రూ.16,640 కోట్లకు ప్రభుత్వం కుదించింది. అదే బ్యాంకరు, అదే బ్రోకర్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వం ఆ భూములను తమ మనుషులకు అడ్డికి పావు సేరు అమ్మడానికి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారాన్ని బీఆర్ఎస్ పార్టీ వదిలిపెట్టదు. ఆర్బీఐ గవర్నర్, మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్, సెబీ, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, సీబీఐ లాంటి సంస్థలకు తమ పార్టీ తరపున ఆధారాలతో సహా ఫిర్యాదు చేయబోతున్నామన్నారు కేటీఆర్. సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో రేవంత్ రెడ్డికి అండగా నిలబడ్డ బిజెపి ఎంపీకి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా త్వరలోనే ఏదో లబ్ధి జరగబోతోందని కేటీఆర్ ఆరోపించారు.

# తమిళనాడులో పొలిటికల్ ట్విస్ట్ !

సీఎం అభ్యర్థిగా పళని స్వామి ఉంటారని కూడా అమిత్ షా డిక్లేర్ చేశారు. సీట్ల పొత్తుపై తర్వాత నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఈ పొత్తులపై ఎలాంటి షరతులు లేవన్నారు. గత ఎన్నికల్లో బీజేపీ, అన్నాడీఎంకే కలిసి పోటీ చేయాలని నిర్ణయించాయి. కానీ తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై వైఖరితో ఎన్డీఏకి అన్నాడీఎంకే దూరం అయింది. ఇప్పుడు అన్నామలైను పక్కన పెట్టడంతో మళ్ళీ రెండు పార్టీలు ఒక్కటయ్యాయి. ఈ పొత్తుకు ముందే తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా నైనార్ నాగేంద్రను ఎంపిక చేసినట్టు అమిత్ షా ట్వీట్ చేశారు. ఈ పదవికి నాగేంద్రన్ ఒక్కరే నామినేషన్ వేశారని, ఆయన్నే తమిళనాడు అధ్యక్షుడిగా నియమిస్తామన్నారు. నైనార్ గతంలో అన్నాడీఎంకేకి చెందిన సీనియర్ నేత. 2001-2006 మధ్య జయలలిత, పన్నీర్ సెల్వం ప్రభుత్వాల్లో మంత్రిగా కూడా పనిచేశారు. జయలలిత మరణం తర్వాత బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులు ఉండాలంటే అన్నామలై బీజేపీ అధ్యక్షుడిగా ఉంటే సాధ్యం కాదని అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామి కండిషన్ పెట్టారు. దాంతో అన్నామలైని బీజేపీ హైకమాండ్ తప్పించింది. దాంతో రెండు పార్టీల మధ్య పొత్తు పొడిచింది.

### విజయ్ ఒంటరి పోరు

తమిళనాడులో అన్నాడీఎంకే, విజయ్ టీవీకే పార్టీల మధ్య పొత్తు కుదర్చాలని పొలిటికల్ స్ట్రాటజిస్ట్ ప్రశాంత్ కిషోర్ ప్రయత్నించారు. కానీ పళనిస్వామికి సీఎం పోస్టు ఇవ్వాలన్న ప్రతిపాదన రావడంతో విజయ్ ఆసక్తి చూపలేదు. ఇదే టైమ్ లో బీజేపీ, అన్నాడీఎంకేతో దోస్తీకి ప్రయత్నించింది. అన్నామలై మాత్రమే అడ్డు అని పళనిస్వామి చెప్పడంతో, ఆయన్ని తప్పించారు. ఇక వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే, ఎన్డీఏ, విజయ్ టీవీకే పార్టీలు మూడు కూటములు పోరాటం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# విద్యార్థుల వేటలో పడి... చదువులు గాలికి !

**సత్తుపల్లి, ఖమ్మం జిల్లా, షార్ప్ న్యూస్ బ్యూరో :** కార్పొరేట్ స్కూల్ అని చెప్పుకునే కొన్ని యాజమాన్యాలు ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో గత కొన్ని నెలలుగా టీచర్లను కొత్త అడ్మిషన్ల కోసం రోడ్ల వెంట తిప్పుతూ మాయమాటలతో విద్యార్థులను బుట్టలో వేసుకుంటున్నాయి. కొందరు తల్లి దండ్రులు కూడా వాళ్ళ మాయలో పడుతున్నారు. ఆ కార్పొరేట్ స్కూళ్ళల్లో పనిచేసే టీచర్లకు, ఏడాదికి ఇంతమంది విద్యార్థులను అడ్మిట్ చేయించాలని టార్గెట్స్ పెడుతున్నారు. అడ్మిషన్లు తెస్తేనే వాళ్లకి ఉద్యోగం అనే కండిషన్ పెట్టికనీసం పండుగ రోజు అని కూడా చూడకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆ టీచర్లు ఆవేదన చెందుతున్నారు. కార్పొరేట్ స్కూల్స్ యాజమాన్యాల ఒత్తిడి భరించలేక కొందరు రిజైన్ చేసి బయటకు వస్తున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో క్లాసులు చెబుతామని ఢంకా బజాయిస్తున్న కార్పొరేట్ స్కూళ్ళు, టీచర్లను పాఠాలు చెప్పడం ఆపించి, పిల్లల్ని క్లాసులో వదిలేసి అడ్మిషన్ల కోసం రోడ్ల వెంబడి తిప్పాల్సిన అవసరమేంటని విద్యావేత్తలు ప్రశ్నిస్తున్నారు.

### టెస్టుల పేరుతో విద్యార్థులకు అవమానం

అడ్మిషన్ల కోసం ఇళ్లకు వస్తున్న కార్పొరేట్ స్కూల్స్ యాజమానులు... టెస్ట్ లో ర్యాంకు వస్తే ఫీజు తగ్గిస్తామని మాయమాటలు చెప్పి వారిని స్కూల్ కి తీసుకెళ్తున్నారు. అడ్మిషన్ టెస్ట్ పేరుతో ఆపై తరగతిలో ప్రశ్నలు ఇచ్చిమార్కులు తక్కువగా చూపించి, ఆ విద్యార్థికి ఇప్పటి వరకు చదువుతున్న స్కూల్లో ఏమీ చెప్పట్లేదు. అని వారి తల్లిదండ్రుల ముందు స్టూడెంట్స్ ని బదనాం చేస్తున్నాయి కొన్ని కార్పొరేట్ స్కూల్స్



యాజమాన్యాలు. సత్తుపల్లిలో కనీసం ప్రభుత్వ గుర్తింపు కూడా లేని ఒక కార్పొరేట్ స్కూల్, ఐదో తరగతి విద్యార్థులకు సెవెన్త్ ప్రశ్నలు ఇచ్చి బదనాం చేశారని ఆ పరీక్ష రాసిన విద్యార్థులు వాపోయారు.

### చదువులు సిటీలో... ఎగ్జామ్స్ సత్తుపల్లిలో..

కొన్ని కార్పొరేట్ స్కూల్స్ తామే గొప్ప అని ప్రచారం చేసుకునేందుకు ఇటీవల విజయవాడ, గుడివాడ లాంటి ప్రాంతాల్లో బాగా చదివే విద్యార్థులను తీసుకొచ్చి సత్తుపల్లిలో తమ స్కూల్ తరఫున ఫీజు కట్టించి పదో తరగతి పరీక్షలు రాయించారు. తమ ర్యాంకుల వేట కోసం సిటీల నుంచి విద్యార్థులను తీసుకొచ్చి ఇక్కడ ఎగ్జామ్స్ రాయించడం ఏంటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. తమ ప్రాంతం కాని చోట ఎగ్జామ్స్ రాయడానికి వచ్చిన విద్యార్థులు, మానసికంగా తీవ్ర ఒత్తిడి ఇబ్బందులు పడ్డారు.

ఒకటి, ఒకటి, రెండు, రెండు, మూడు, మూడు అన్ని ర్యాంకులూ మావే అంటూ గొప్పలు చెప్పుకునే కార్పొరేట్ విద్యాసంస్థలు ఇలాంటి అక్రమాలకు పాల్పడి విద్యా వ్యవస్థ పరువు తీస్తున్నాయి కోట్ల రూపాయలు సంపాదించడమే లక్ష్యంగా విద్యా వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ స్కూళ్ళపై చర్యలు తీసుకోవాలని విద్యావేత్తలు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

# మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా చేస్తాం

**- మంత్రి నారాయణ**





హైదరాబాద్ /అమరావతి (షార్ప్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ లో పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న మహిళలకు శాశ్వత జీవనోపాధిని కల్పించేందుకు మున్సిపల్ శాఖ కీలక చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్న విధంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా ఈ ఏడాది 30 వేల మంది మహిళలను పట్టణాల్లో పరిశ్రమలను స్థాపించే స్థాయికి తీసుకెళ్లే ప్రణాళికను మున్సిపల్ శాఖ అమలు చేస్తోంది. అందుకోసం గత కొన్ని నెలలుగా మున్సిపల్ శాఖ స్టడీ చేస్తూ వస్తోంది. ప్రత్యేకంగా టిడ్కో గృహాల్లో నివసిస్తున్న మహిళల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే దిశగా ప్లాన్ రూపొందించారు ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ.రాష్ట్రంలోని 163 టిడ్కో నివాస సముదాయాల్లో ఖాళీ స్థలాలపై లైవ్లీ హుడ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటయ్యే ఈ కేంద్రాల్లో మహిళలకు వివిధ రంగాలలో నైపుణ్యాలను అందిస్తున్నారు. శిక్షణ తర్వాత అదే ప్రాంతంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి వాళ్ళని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దబోతున్నారు. ఎవరు ఎలాంటి యూనిట్లు స్థాపించాలి? ఎలాంటి ఉత్పత్తుల ద్వారా ఆదాయం పెరుగుతుంది? ఏ టెక్నాలజీ వాడాలి ? లాంటి అంశాలపై అధికారులు స్టడీ చేస్తున్నారు. ఈ ప్రయత్నాల్లో భాగంగా పురపాలక శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలోని బృందం హైదరాబాద్‌లోని ప్రగతినగర్‌లో ఉన్న ఎలీప్ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్‌ను సందర్శించింది. మహిళా పారిశ్రామిక వేత్తల అసోసియేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ పార్క్‌లో స్టార్టప్‌లు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు స్థాపించారు. మంత్రి నారాయణ ఈ పార్క్‌లోని యూనిట్లను పరిశీలించి, వాటి పనితీరు తెలుసుకున్నారు. కంపెనీలు ఎలా అభివృద్ధి చెందుతున్నాయి, వాటి నిర్వహణ ఎలా జరుగుతోంది, వాళ్ళకి ఏ విధమైన సదుపాయాలు అవసరం లాంటి అంశాలపై పరిశ్రమల యజమానులతో మాట్లాడారు. పర్యటనలో మెప్మా ఎండీ తేజ్ భరత్, పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.

### ఒంటిమిట్టలో శ్రీ సీతారామ లక్ష్మణులకు

# స్వర్ణ కిరీటాలు





**ఒంటిమిట్ట (షార్ప్ న్యూస్):** ఏపీలోని ఒంటిమిట్టలో శ్రీ కోదండ రామాలయానికి దాదాపు రూ.6.60 కోట్ల విలువైన బంగారు ఆభరణాలను దాతలు బహూకరించారు. మూడు వజ్రాలు పొదిగిన స్వర్ణ కిరీటాలను పెన్నా సిమెంట్స్ అధినేత ప్రతాప్ రెడ్డి. వారి కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం నాడు విరాళంగా అందించారు. దాదాపు 7 కేజీల బంగారంతో తయారు చేసిన ఈ స్వర్ణ కిరీటాలను ఒంటిమిట్ట ఆలయంలో టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావుకు దాత అందజేశారు. తర్వాత ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ కిరీటాలను శ్రీ సీతారామ లక్ష్మణుల మూలమూర్తులకు అలంకరించారు పండితులు.

# విశ్వశాంతిలో పూలే జయంతి



(సత్తుపల్లి, షార్ప్ న్యూస్ బ్యూరో): దీన జనుల సముద్ధరణకు తన జీవితాన్ని అంకితం చేసిన మహాత్మ జ్యోతిరావు పూలె 198వ జయంతిని సత్తుపల్లిలో ఘనంగా నిర్వహించారు. సృజన సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో నిర్వాహకులతో పాటు పాఠశాల విద్యార్థులు, యాజమాన్యం పూలే చిత్రపటం దగ్గర పుష్పాలను ఉంచి నివాళులర్పించారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు పూలే దంపతులు తమ జీవితాలను అంకితం చేసారని సృజన నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ అన్నారు. బాలికల విద్యాభివృద్ధి కోసం విద్యా సంస్థలు, వితంతువుల సంక్షేమానికి ప్రత్యేక గృహాన్ని ఏర్పాటు చేసిన త్యాగధనుడు పూలే అని అన్నారు. కార్యక్రమంలో మధుసూదన రాజు, విశ్వశాంతి స్కూల్ ఛైర్మన్ పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ళ సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆదర్శంగా వ్యక్తిత్వ నిర్మాణం !

## - ఏప్రిల్ 12 హనుమద్విజయోత్సవం



హనుమంతుడు లేకుండా రామాయణం లేదంటారు మన పెద్దలు. అసలు ఆంజనేయుడి బలపరాక్రమాలు, స్వామి భక్తిని నిరూపించడానికే సుందరకాండను ప్రత్యేకంగా రాశారు వాల్మీకి మహర్షి. శ్రీరామదూత, నమ్మినబంటు హనుమాన్ ను స్మరిస్తే చాలు... భయం, ఆందోళన తొలగిపోతాయి. భూత ప్రేతాలు దగ్గరకు కూడా రావు అంటారు. రామ నామం పలికే ప్రతి చోటా ఆంజనేయుడు ఉంటాడు. అందుకే రామాయణం ప్రవచనం జరిగే ప్రతి చోటా, ఆంజనేయ స్వామికి ప్రత్యేకంగా ఓ సింహాసనాన్ని ఏర్పాటు చేస్తారు. హనుమాన్ అక్కడ కూర్చుని... రాముడి కథలు, లీలలను వింటూ మైమరచి పోతాడని భక్తుల నమ్మకం. ప్రతి చైత్ర పౌర్ణమినాడు హనుమద్విజయోత్సవాన్ని నిర్వహిస్తారు.

### హనుమాన్ అందరికీ ఆదర్శం

హనుమంతుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా చేసుకోవాలి. శ్రీరామచంద్రుడి ఆజ్ఞను పాలించడం కోసం అతడు సముద్రాన్ని అవలీలగా దాటేశాడు. తాను బతికిఉంటాడో... చనిపోతాడో తెలియదు. అయినా సరే నమ్మకంతో అనుకున్న పని సాధిస్తాడు. అంటే హనుమాన్ ఇంద్రియాలను పూర్తిగా అదుపులో ఉంచుకున్నాడు. ఆయన గొప్ప సూక్ష్మబుద్ధి గలవాడు కూడా... అంటే చురుకైన తెలివితేటలు గలవాడు. ప్రభువుని 'సేవించడం' అనే గొప్ప ఆదర్శాన్ని ఆ మహానుభావుడు ఆచరించి చూపాడు. ఆంజనేయుడి ఆదర్శాన్ని ప్రతి ఒక్కరూ తమ జీవితాలకు అన్వయించుకోవాలి. కఠోరమైన బ్రహ్మచర్యాన్ని పాటించాలి. గురువు విషయంలో ఎదురుచెప్పని విధేయత చూపాలి. విజయరహస్యాలు వీటిల్లోనే ఉన్నాయి. హనుమాన్ ఓవైపు దాసులలో ఉత్తముడిని అనే ఆదర్శన్నా చూపిస్తూనే మరోవైపు సింహానికి ఉండే ధైర్యాన్ని, సాహసాన్ని చూపించాడు. రాముడికి మంచి జరగాలని తన జీవితాన్ని త్యాగం చేయడానికి కూడా వెనుకాడ లేదు. రాముడికి సేవ చేయడం తప్ప ఇంక దేనినీ పట్టించుకోలేదు. శ్రీరాముడికి బంటుగా అతడికి మేలు కలగాలనే ఉద్దేశ్యంతో అత్యుత్తమంగా పని చేయడమే అతడు తన జీవితాశయంగా చేసుకున్నాడు.

### హనుమంతుడి జయంతి ఎప్పుడు ?

ఆంజనేయుడి జయంతి విషయంలో చాలా మందికి అనుమానాలు ఉన్నాయి. ఉత్తర భారతాన హనుమజ్జయంతిని చైత్ర పౌర్ణమి నాడు జరుపుతారు. తమిళనాడులో మార్గశిర అమావాస్య నాడు, ఒడిశాలో మేష సంక్రాంతి రోజున నిర్వహిస్తారు. తెలుగు రాష్ట్రాల్లో చైత్ర పౌర్ణమిని హనుమద్విజయోత్సవంగా నిర్వహిస్తారు. అలాగే వైశాఖ బహుళ దశమిని హనుమజ్జయంతిగా జరుపుకునే అలవాటు ఉంది. వైశాఖ మాసం కృష్ణపక్షంలోని దశమి మంగళవారం నాడు.. పూర్వాభాద్ర నక్షత్రంలో హనుమంతుడు జన్మించాడని పండితులు చెబుతున్నారు. "పరాశర సంహితలో.... వైశాఖే మాసి కృష్ణాయాం దశమ్యాం మందవాసరే.. పూర్వాభాద్ర ప్రభూతాయ మంగళం శ్రీ హనుమతే.. అనే శ్లోకాన్ని ప్రమాణంగా తీసుకోవాలని పండితులు చెబుతున్నారు.

### హనుమద్విజయోత్సవం రోజు ఏం చేయాలి ?

ఏప్రిల్ 12న హనుమద్విజయోత్సవం రోజున హనుమాన్ చాలీసా, ఆంజనేయ స్తోత్రాలను పఠించాలి. అలగే పండ్లు, వడమాల, అప్పాలమాల, తమలపాకుల దండను ఆంజనేయుడికి సమర్పించాలి. సింధూరంతో పూజిస్తే అనుకున్న పనులు విజయవంతం అవుతాయని పెద్దలు చెబుతున్నారు. చైత్ర పౌర్ణమి నుంచి వైశాఖ బహుళ దశమి వరకూ నలభై రోజుల పాటు హనుమాన్ చాలీసాను వీలైనన్ని ఎక్కువసార్లు పఠిస్తే హనుమంతుడి అనుగ్రహం తప్పక దక్కుతుందని చెబుతున్నారు.

# గూగుల్‌లో ఉద్యోగుల తొలగింపు ?!

- ఆండ్రాయిడ్, పిక్సెల్ విభాగాల్లో లేఆఫ్స్
- వందల సంఖ్యలో ఉద్యోగులు తొలగింపు
- ఈ ఏడాది ఇప్పటికే 27 వేల మంది టెకీలపై వేటు
- ఆర్థికమాంద్య పరిస్థితులతో మరిన్ని లే ఆఫ్స్ ?




**(హైదరాబాద్, షార్ప్ న్యూస్ )** టెక్ దిగ్గజం గూగుల్ మళ్ళీ లేఆఫ్‌లు మొదలుపెట్టింది. తమ ప్లాట్‌ఫామ్, డివైజ్ యూనిట్లలో పనిచేసే వందల మంది ఉద్యోగులను తప్పించింది. ఆండ్రాయిడ్ సాఫ్ట్‌వేర్, పిక్సెల్ ఫోన్లు, క్రోమ్ బ్రౌజర్లలో పనిచేసే ఉద్యోగులపై వేటు పడింది. 'ది ఇన్ఫర్మేషన్' అనే మీడియా సంస్థ ఈ వార్తను బయటపెట్టింది. ఎంతమంది ఉద్యోగులను తొలగించారన్నది ఇంకా బయటకు రాలేదు. కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా గత రెండేళ్లలో గూగుల్ చాలా మందిని ఇళ్ళకు పంపేస్తోంది. 2024 డిసెంబరులో మేనేజర్, డైరెక్టర్లు, వైస్ ప్రెసిడెంట్ హోదాల్లో ఉన్న వాళ్ళల్లో 10శాతం మందికి లేఆఫ్‌లు ప్రకటించింది. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో హ్యూమన్ రిసోర్స్ విభాగం, క్లౌడ్ మేనేజ్ మెంట్ లో మరికొందర్ని తొలగించింది. కంపెనీ ఖర్చు తగ్గించుకోవడం కోసమే ఈ ప్రక్రియ కొనసాగుతున్నట్టు గూగుల్ చెబుతోంది. ఓపెన్ ఏఐ లాంటి సంస్థలు సెర్చింజిన్‌ను తీసుకొస్తున్నాయి. దాంతో గూగుల్‌కు గట్టి పోటీ తప్పదని అంటున్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చాక అమెరికాలో విదేశీ నిపుణులపై కఠిన నిబంధనలు అమలు చేస్తున్నారు. ఈ టైమ్ లో గూగుల్ లో లేఆఫ్ వార్తలకు ప్రాధాన్యత ఏర్పడింది. మైక్రోసాఫ్ట్ కూడా మే నెలలో మరోసారి ఉద్యోగాల్లో కోత పెట్టే ఛాన్సుందని అంటున్నారు.

### 2025లో 27 వేల మంది టెకీలపై వేటు

గూగుల్, మైక్రోసాఫ్ట్ దిగ్గజ కంపెనీలే కాదు... చిన్న కంపెనీల్లోనూ టెకీలపై వేటు పడుతోంది. ఈ ఏడాదిలో గడచిన 3 నెలల్లో ఇప్పటిదాకా దాదాపు 100 కంపెనీలు 27 వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించాయి. ఆర్థిక అస్థిరత, అమెరికాలో ఆర్థిక మాంద్య పరిస్థితులు, గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, ట్రంప్ టారిఫ్ వార్, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరిగిపోవడం లాంటి కారణాలతో చాలా ఐటీ కంపెనీలు తమ ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. అందుకోసం భారీగా ఐటీ ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఈమధ్య కాలంలో వర్డ్ ప్రెస్ డెవలపర్ ఆటోమెటిక్, జాక్ డార్సీకి చెందిన బ్లాక్, సిమెన్స్ లాంటి బడా కంపెనీలు వివిధ కారణాలు చూపిస్తూ భారీగా ఉద్యోగులను తొలగించాయి. మొత్తమ్మీద 2025లో టెక్నాలజీ రంగంలో 100 కంపెనీలు 27,762 మంది ఉద్యోగులను తొలగించాయి. 2024లో 549 కంపెనీలు 1,52,472 మంది ఎంప్లాయీస్ ని తప్పించాయి. ట్రంప్ అన్ని దేశాలపై టారిఫ్స్ ని విధించి దూకుడుగా వ్యవహరిస్తుండటంతో ఖర్చులు తగ్గించుకోడానికి టెక్ కంపెనీలు ఉద్యోగుల తొలగింపును చేపడుతున్నాయి. లాభాలు, పెట్టుబడుల స్థాయిని పెంచడానికి లేఆఫ్స్ తప్పడం లేదని ప్రముఖ కంపెనీలు చెబుతున్నాయి.

## హాస్పిటల్స్ అభివృద్ధికి

# రూ.85 కోట్లు



నిజామాబాద్ జిల్లా (షార్ప్ న్యూస్ ప్రతినిధి): నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ప్రభుత్వ హాస్పిటల్స్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.85 కోట్లు మంజూరు చేసింది. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శుక్రవారం సెక్రటేరియట్‌లో ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనారసింహ అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమావేశం తర్వాత తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ప్రభుత్వ దవాఖానాల్లో పరిస్థితులను, మౌలిక సదుపాయాల లోపాలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు షబ్బీర్ అలీ. నిజామాబాద్ లోని 750 పడకల ప్రభుత్వ హాస్పిటల్ లో కేవలం ఒకే ఒక లిఫ్ట్ పనిచేస్తుండటంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే స్పందించిన మంత్రి దామోదర రాజ నరసింహ రెండు అదనపు లిఫ్టులను మంజూరు చేశారు. హాస్పిటల్ లో డ్రైనేజీ, తాగునీటి సమస్యలతో పాటు మౌలిక సదుపాయాల కల్పన, ఆధునీకరణ పనులకు ఆమోదం తెలిపారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.63 కోట్లు విడుదల చేసింది.కామారెడ్డి జిల్లాలోని 250 పడకల హాస్పిటల్ లో %జు% స్కాన్ సౌకర్యం లేదని ఆరోగ్య మంత్రికి తెలియజేశారు షబ్బీర్ అలీ. వారం రోజుల్లో సిటి స్కాన్ అందుబాటులో ఉంచాలని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో సేవలందించేందుకు కొత్త ట్రామా సెంటర్‌ను మంజూరు చేశారు. కామారెడ్డి జిల్లా దోమకొండలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 30 నుంచి 50 పడకల కేంద్రంగా విస్తరించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సివిల్ వర్కులు, పరికరాల కొనుగోళ్లకు రూ.22 కోట్లు మంజూరు చేశారు. ఈ సమీక్షా సమావేశానికి ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జె. చోంగ్తు, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నరేందర్ కుమార్, అదనపు డైరెక్టర్ వేముల థామస్ తదితర అధికారులు హాజరయ్యారు.

# భద్రాచలం పోలీస్ స్టేషన్‌పై ఏసీబీ దాడి



భద్రాచలం, షార్ప్ న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పోలీస్ స్టేషన్ లో ఏసీబీ అధికారులు దాడులు చేశారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ సీఐ బి.రమేష్, కానిస్టేబుల్ సిహెచ్.రామారావు, మరో వ్యక్తి కార్తీక్ పై కేసు నమోదు చేశారు. అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ వై.రమేష్ వివరాలు వెల్లడించారు. మార్చి 19న బూర్గంపాడు నుంచి భద్రాచలం వైపుగా మొరం తరలిస్తున్న ఒక వాహనాన్ని భద్రాచలం పోలీసులు అడ్డగించి స్టేషన్ కి తీసుకువచ్చారు. ఆ వెహికలపై కేసు పెట్టకుండా, చట్టపరమైన చర్యలు లేకుండా రిలీజ్ చేయడానికి వాహనం యజమాని నుంచి కానిస్టేబుల్ రామారావు రూ.30వేలు డిమాండ్ చేసినట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. యజమాని అంత డబ్బు ఇవ్వలేనని చెప్పడంతో తగ్గించి రూ.20వేలు ఇవ్వాలని కోరారు. రామారావు ఫ్రెండ్ కార్తిక్ ని భద్రాచలం పోలీస్ స్టేషన్ కి పిలిపించి, వాహనం యజమాని నుంచి రూ.20వేలు లంచం ఫోన్ పే చేయించినట్లు తెలిపారు. ఏసీబీ అధికారులు ఇన్‌స్పెక్టర్ బి.రమేష్, కానిస్టేబుల్ సి.హెచ్. రామారావు, ప్రైవేట్ వ్యక్తి డి.కార్తీక్ ను ప్రశ్నించారు. కానిస్టేబుల్ రామారావు, సిఐ రమేష్ ఆదేశాలతోనే కార్తీక్ రూ.20 వేలు తీసుకున్నట్లు విచారణలో తెలిసిందని ఏసీబీ డీఎస్పి వై.రమేష్ తెలిపారు.

# భారతిరెడ్డిపై కామెంట్స్ దారుణం: షర్మిల



అమరావతి (షార్ప్ న్యూస్): మాజీ సీఎం జగన్ భార్య భారతిరెడ్డిపై సోషల్ మీడియాలో వచ్చిన అసభ్యమైన వ్యాఖ్యలు గుండెను కలిచివేసేలా ఉన్నాయని అన్నారు ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల. ఇలాంటి నీచమైన కామెంట్లను ఏ మాత్రం ప్రోత్సహింకూడదన్నారు. సోషల్ మీడియాలో ఇలాంటి సైకో గాళ్ల దుర్మార్గాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. వీళ్ళని నడిరోడ్డుపైనే ఉరిశిక్ష విధించినా తప్పులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు షర్మిల. అశ్లీలతకు వేదికగా మారుతున్న కొన్ని యూట్యూబ్ ఛానళ్లపైనా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశార్నె. నోటికి వచ్చినట్లు మాట్లాడి, కుటుంబాల పరువును బజారుకీడ్చే సంస్కృతిని ఎవరూ ప్రోత్సహించరు. వాళ్ళు ఏ పార్టీకి చెందిన వారైనా సరే, ఇలాంటి వ్యవహారాలను ప్రోత్సహిస్తే కఠినంగా శిక్షించాల్సిందే అన్నారు షర్మిల. వ్యక్తిత్వ హననం చేసే ఈ దారుణ సంస్కృతిని మన రాష్ట్రంలో తీసుకొచ్చింది వైసీపీ, టీడీపీలే అని ఆరోపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని మర్యాదలు మరిచి, రక్తసంబంధాలను కూడా విడిచి పెట్టకుండా వ్యవహరించారు. రాజకీయ ప్రయోజనాల కోసం కుటుంబాలను రోడ్డున పడేశారని షర్మిల మండిపడ్డారు.

## జిల్లాలో నెల రోజుల పాటు

# 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**– జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**



**నల్గొండ** నల్లగొండ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో దృష్టిలోపెట్టుకొని నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిదే జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని వెల్లడించారు.

## కుటుంబ గొడవలతో దంపతుల ఆత్మహత్య

**యాదాద్రి-భువనగిరి** రామన్నపేట (మం) నిదానపల్లి గ్రామంలో విషాదంనెలకొంది. జినుకల కావ్య అనే మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె మరణాన్ని తట్టుకోలేక భర్త ఆంజనేయులు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ గొడవ నేపథ్యంలోనే ఘటన జరిగింది.

## రైతులను ముంచిన ఆకాల వర్షాలు

**నల్గొండ** ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో నిన్న సాయంత్రం నుంచి రాత్రి 9 గంటల వరకూ భారీ గాలి దుమారం, ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షం కురిసింది. పలుచోట్ల అన్నదాతలను కంటిమీద కునుకు లేకుండా చేసింది. తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని మోత్కూరు, గుండాల ప్రాంతాల్లోని వ్యవసాయం మార్కెట్లలో ఆరబోసిన వరి ధాన్యం, అకాల వర్షానికి తడిసి ముద్దయింది. కొన్నిచోట్ల ధాన్యం వరదలో కొట్టుకపోయింది. మోత్కూరు, గుండాల, ఆత్మకూరు, నాగారం, సంస్థాన్ నారాయణపురం పరిధిలోని ఐకెపి, పిఎసిఎస్ కేంద్రాల్లో వరి ధాన్యం తడిసింది. మరో నాలుగు, ఐదు రోజుల్లో తూకం వేయాల్సిన వరి ధాన్యం.. కళ్ళముందే తడిసి ముద్దవ్వడంతో అన్నదాతలు కన్నీటి పర్యంతం అయ్యారు......

## పెద్దపల్లి జిల్లాకు భూకంపం : హెచ్చరిక.?

**పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లాకు భూకంప హెచ్చరిక జారీ చేశారు ఈనెల గురువారం నుంచి 17 మధ్య ఈ భూకంపం వచ్చే అవకాశం ఉన్నట్లు ఎపిక్ ఎర్త్ క్వేక్ రీసెర్చ్ ఎనాలసిస్ సెంటర్ తెలిపింది. దీని ప్రభావం పెద్దపల్లి జిల్లా రామగుండం పై ఉండే అవకాశం ఉన్నట్లు గుర్తించింది. రామగుండం లో భూకంపం సంభవించే అవకాశం ఉన్నట్లుగా ఆ సంస్థ తన ట్విట్టర్ లో పేర్కొంది. దీంతో పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతు న్నారు.కొద్దిరోజుల క్రితం బ్యాంకాక్, మయన్మార్ లలో సంభవించిన భూకంపం దాటికి భారీగా ప్రాణ నష్టం ఆస్తి నష్టం సంభవించిన విషయం పాఠకులకు తెలిసిందే.ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రాంతంలోని పెద్దపల్లి జిల్లా రామగుండం కు భూకంప హెచ్చరిక జారి కావడం పట్ల సర్వత్ర ఆందోళన నెలకొంది. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో స్వల్ప భూకంపం జరిగిన దాని తీవ్రత అత్యధికంగా ఉండే అవకాశం ఉంది.రామగుండం పారిశ్రామిక ప్రాంతం పూర్తిగా సింగరేణి భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులు విస్తరించి ఉండటంతో ప్రమాద తీవ్రత అత్యధికం గా ఉండే అవకాశం ఉంటుందని సమాచారం.
భూకంప తీవ్రతపై ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## సర్కారు సన్న బియ్యం

# ఎఫెక్ట్ దిగొస్తున్న సన్న బియ్యం రేట్లు

**హైదరాబాద్** క్వింటాల్కు రూ.400 నుంచి రూ.600 వరకు తగ్గిన రేటు ఇప్పటికే జిల్లాల్లో 80 శాతం సన్నబియ్యం పంపిణీ సన్న బియ్యం ధరలు దిగొస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో మార్కెట్లో బియ్యం ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత నెల వరకు ఫైన్ క్వాలిటీ రైస్ ధరలు క్వింటాల్ రూ.6,500 నుంచి రూ.5,800 వరకు పలికాయి. ఇప్పుడు క్వింటాల్ కు రూ.5 వేల లోపే ధర పలుకుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్న రకం వరి సాగును ప్రోత్సహించింది. సన్న వడ్లకు క్వింటాల్కు రూ.500 బోనస్ ప్రకటించింది. దీంతో అటు ప్రభుత్వం, ఇటు మిల్లర్లు పోటీపడి సన్న వడ్లు కొనుగోలు చేశారు. సప్లై పెరగడంతో వ్యాపారులు సన్న బియ్యం ధరలు తగ్గించారు.

**తగ్గుముఖం పడుతున్న ధరలు.** గత బీఆర్ఎస్పాలనలో రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణీ చేయడంతో వాటిని తినలేక పేదలు మార్కెట్ లో అమ్ముకొని సన్న బియ్యం కొనుగోలు చేసేవారు. దీంతో సన్న బియ్యం ధరలు విపరీతంగా పెరిగాయి. గత ఉగాది పర్వదినం నాడు కాంగ్రెస్ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. మరోవైపు పంపిణీ చేసిన సన్న బియ్యం సైతం నాణ్యతా ఉండడంతో ఎన్నడూలేని విధంగా లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకునేందుకు రేషన్ షాపులకు ఎగబడ్డారు. ఇప్పటికే జిల్లాల్లో దాదాపు 80 శాతం వరకు పంపిణీ పూర్తయింది.

**ఉమ్మడి జిల్లాలో 29,28,549 మంది లబ్ధిదారులు.** రేషన్ కార్డు ఉన్న ఒక్కో లబ్ధిదారుడికి ప్రభుత్వం ఆరు కేజీల చొప్పున సన్న బియ్యం సరఫరా చేస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొత్తం 29,28,549 మంది లబ్ధిదారులు ఉండగా, ప్రతినెలా 17,869 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయనుంది. గతంలో దొడ్డు రకం బియ్యం పంపిణీ చేయడంతో వాటిని లబ్ధిదారులు రేషన్ డీలర్లకే అమ్ముకోవడంతో పెద్ద ఎత్తున రీ సైకిలింగ్ జరిగేవి. ప్రస్తుతం సన్న బియ్యం లబ్ధిదారులే వినియోగిస్తుండడంతో మార్కెట్ లో కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు.

**తగ్గిన సన్న రకం బియ్యం:** ప్రస్తుతం సన్న బియ్యానికి డిమాండ్ తగ్గడంతో క్వింటాల్ కొత్త బియ్యాన్ని రూ.5 వేల నుంచి రూ.6 వేల దాకా అమ్మారు. బీపీటీ సోనా రూ.5,400, ఆర్ఎన్ఆర్ రూ.5,400, హెచ్ఎంటీ రూ.5,600, జైశ్రీరాం రూ.5,500 దాకా విక్రయించారు. పాత బియ్యాన్ని రూ.5,800 నుంచి రూ.6,500 దాకా అమ్ముకున్నారు. గత నెలతో పోలిస్తే ప్రస్తుతం మార్కెట్లో కొత్త బియ్యం రకాన్ని బట్టి రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు విక్రయిస్తున్నాయి. ఈనెలలోక్వింటాల్కురూ.400 నుంచి రూ.600 వరకు ధరలు తగ్గుముఖం పట్టాయి.

## సింహాచలం చందనోత్సవంపై కలెక్టర్ సమీక్ష

**విశాఖపట్నం** ఈ నెల 30న జరిగే విశాఖ సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంపై జిల్లా కలెక్టర్ హరేంధ్రప్రసాద్ జిల్లా అదికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలూ సమన్వయంతో పనిచేయాలని టిక్కెట్ల విక్రయం నుండి వాహనాల నిర్వహణ వరకు ప్రతీ అంశాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలి అని పేర్కొన్నారు.ఏప్రిల్ 29 సాయంత్రం 6 గంటల నుంచి సాధారణ దర్శనాలు నిలిపివేత చేయనున్నారని,1000,300 ధరల టిక్కెట్ల విక్రయాన్ని అనుకూల ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు పాసుల జారీ చేయాలని, కొండపైకి, దిగువన భక్తుల రవాణా కోసం తగిన సంఖ్యలో ఖీఅ బస్సుల ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. తాగునీటి, మజ్జిగ కేంద్రాలు, వైద్య శిబిరాలు, మరుగుదొడ్లు విస్తృతంగా ఏర్పాటు చేయాలని సూచించారు.కంట్రోల్ రూమ్, సైన్ బోర్డులు, శాశ్వత పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు , పార్కింగ్ సమస్య నివారణకు అదనపు స్థలాల అభివృద్ధి చేయాలని తెలిపారు.

## స్టీల్ ప్లాంట్లో తాత్కాలిక కార్మికులను తొలగిస్తున్నారు

**విశాఖపట్నం** విశాఖ స్టీల్ప్లాంట్లో గత మూడుమాసాల్లో 3వేలమందికి పైగా కాంట్రాక్ట్ కార్మికులను స్టీల్ యాజమాన్యం అక్రమంగా తొలగించిందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు అన్నారు.గత నెలలో 1213 మందిని వి.ఆర్.ఎస్ మరియు పదవీవిరమణతో పర్మినెంట్ ఉద్యోగులను,ఆఫీసర్లను బయటకు పంపారని,కాంట్రాక్ట్ కార్మికులను 4వేల మందిని గత ఏడాది అక్టోబర్ 1వతేదీన ఒకేరోజు తొలగించేలా ముందుగా నిర్ణయించారని,30 ఏళ్లుగా పనిచేస్తున్నవారిని తొలగించడం విశాఖ స్టీల్ప్లాంట్ ఉత్పత్తికే తీవ్ర విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.విశాఖ స్టీల్ను ప్రైవేట్కు కట్టబెట్టే బాటలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పయనిస్తున్నదని మండిపడ్డారు.

## బహుజన సమాజానికి విద్యాదానం చేసిన

# గొప్ప మహనీయుడు మహాత్మా పూలే

- చరిత్ర తెలుసుకోకపోతే చరిత్ర సృష్టించలేం
- అణగారిన వర్గాల కోసం ఆలోచన చేసిన పూలే
- దీక్షాపరులు గ్రామగ్రామాల మహనీయుల చరిత్రను చాటి చెప్పాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**మంథని** దేశంలో అక్షర జ్ఞానానికి దూరంగా ఉంచబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సమాజానికి విద్యాదానం చేసిన గొప్ప మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.సామాజిక సాంఘీక విప్లవకారుడు జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మంథని పట్టణంలో పూలే విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహనీయుల దీక్షను స్థానిక నాయకులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్బంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆనాడు జీవితాలు, ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుల చరిత్రను తెలుసుకోకపోతే చరిత్ర సృష్టించలేమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.మహనీయుల చరిత్రను ఇంకా తెలుసుకోవడంతో పాటు సమాజానికి కూడా తెలియజేసేలా మహనీయుల స్ఫూర్తి దీక్షను తీసుకున్నానన్నారు. మహనీయుల స్ఫూర్తి దీక్షను ఈ నెల 14న అంబేద్కర్ జయంతి వరకు కొనసాగిస్తామని, ఈ దీక్ష సందర్భంగా ప్రత్యేక డ్రెస్ కోడ్లోనే ఉంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. గత ఏడాది 15మందితో ప్రారంభమైన దీక్ష ఈసారి రెట్టింపు స్థాయిలో దీక్షాపరులు దీక్ష చేపట్టారని, వచ్చే ఏడాదికి మరింతగా పెరుగుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తన తుది శ్వాస విడిచే వరకు అణగారిన వర్గాల కోసమే ఆలోచన చేశాడని, చివరకు తనకు పిల్లలు వద్దని, దేశంలోని పిల్లలందరూ తన పిల్లలని బావించి తన బార్య సావిత్రీబాయికి పిల్లలు పుట్టకుండా పసరు మందు తాగించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. అట్టడుగు వర్గాల కోసం పూలే తన కుటుంబాన్ని త్యాగం చేస్తే డాక్టర్ బీఆర్. అంబేద్కర్ తన కుమారుడు చనిపోయాడని తెలిసినా సమాజం కోసం వాదించాడని, అలాంటి మహనీయుల త్యాగాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, చాకలి ఐలమ్మ, కోమురం బీం, జగ్జీవన్రాం లాంటి మహనీయుల చరిత్రను తెలుసుకుని చర్చించుకోకపోతే ఇంకా బానిసత్వంలోనే మన బతుకులు ఉంటాయని, బహుజన బిడ్డలకు ఎలాంటి అవకాశాలు రావని ఆయన అన్నారు. మహనీయులను మనం అర్థం చేసుకోకపోవడం, పాలకుల పరిపాలనను తెలుసుకోకపోవడం మూలంగానే అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు.ఈ మట్టిలో పుట్టిన ప్రతి వ్యక్తికి ఓటు ఉండాలని గొప్పగా ఆలోచన చేసిన అంబేద్కర్ ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్పించినా ప్రయోజనం లేకుండా పోయిందని, ఎన్నికలు వస్తే నోట్ల సంచులతో వచ్చి ఓట్లు దండుకుని పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు తెలంగాణ కోసం కేసీఆర్ పోరాటం మొదలు పెట్టి రాష్ట్రాన్ని ఎలా సాధించుకున్నారో అదే తరహాలో నియోజకవర్గంలో చరిత్రను సృష్టించే చరిత్రకారులు తయారు కావాలన్నారు.

ఈనాడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పాలన, ప్రజాపాలన అంటూ మహనీయుల మాసంలో పోలీస్యాక్ట్ను అమలు చేస్తోందన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాల్సి ఉండగా ఉత్సవాలను జరుపుకోకుండా అణిచివేసేలా ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఆనాడు పోలీసులు కేసులు పెడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే అనేక ఆరోపణలు చేశారని, గంజాయి పెట్టించే కుట్రలు చేస్తేనే పోలీసులు కేసు పెట్టారనే విషయాన్ని గుర్తించాలన్నారు.కానీ ఈనాడు తమ ఆకలి, హక్కుల కోసం శాంతి యుతంగా రోడ్లపైకి వచ్చి మాట్లాడితేనే కేసులు పెడుతున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగం చేతిలో పట్టుకుని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ అసలు రాజ్యాంగంలో ఏం ఉందో చెప్పడం లేదని, ఇక్కడ మాత్రం స్థానిక ఎమ్మెల్యే రాజ్యాంగం అనుసరించకుండా తమపై కేసులు పెట్టిస్తున్నాడని ఆయన ఆరోపించారు. మహనీయుల మాసంలో ఉత్సవాలు జరుపుకోకుండా పోలీస్ యాక్ట్ పెట్టడం ప్రజాస్వామ్యానికే చీకటి అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి పరిస్థితులు ఉండేవో అవే పరిస్థితులు మళ్లీ వచ్చాయని, ఆంక్షలతో పరిపాలన చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా పోరాటం చేస్తుంటే తమ గొంతునొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం గురించి తెలియకుండా పాలన చేస్తున్నారని, రాష్ట్రంలో రేవంత్రెడ్డి, మంథనిలో స్థానిక ఎమ్మెల్యే దోపిడి పాలన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సంవిదాన్ బచావ్ అంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ మంథనిలో జరుగుతున్న తీరుపై స్పందించాలని, ఇక్కడ సంవిదాన్ ధ్వంసం అయిందనే విషయాన్ని గ్రహించాలన్నారు.

## నయీం కేసులో

# దూకుడు పెంచిన ఈడీ

**హైదరాబాద్** పోలీసుల కాల్పుల్లో హతమయిన గ్యాంగ్ స్టర్ నయీం కేసులో ఈడీ దూకుడు పెంచింది. నయీంకు సంబంధించి 35 ఆస్తులు జప్తు చేసేందుకు ఈడీ చర్యలు తీసుకుంటోంది. 35 ఆస్తులను నయీం కుటుంబ సభ్యులు, సన్నిహితుల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేసినట్లు ఈడీ గుర్తించింది. అక్రమంగా ఈ ఆస్తులను నయీం, తమ కుటుంబ సభ్యుల పేర్ల మీద రిజిస్టర్ చేసినట్లు ఈడీ నిర్ధారించింది. 2022 మార్చిలో నయీం ఆస్తుల పై ఈడీ మనీ లాండరింగ్ కేసు నమోదు చేసింది. నాటి ఐటీ అధికారులు, సిట్ సమాచారంతో ఈసీఐఆర్ నమోదు చేసింది. దాంతో లో నయీం కుటుంబ సభ్యుల పేర్లను చేర్చించింది. భువనగిరిలోని క్రిస్టియన్ గోస్పెల్ మిషన్ సెక్రటరీ ప్రభాకర్ . నయీం పై ఫిర్యాదు చేసారు.

## పాతబస్తిలో వక్ఫ్ బిల్లుకు

# వ్యతిరేకంగా నిరసనలు

**హైదరాబాద్** హైదరాబాద్లోని పాత నగర ప్రాంతంలోని సయీదాబాద్ మెయిన్ రోడ్డులో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా శాంతియుత నిరసన జరిగింది. దేశాన్ని రక్షించండి, ఎంక్లాబ్ జిందా బాద్, గో బ్యాక్ మోడీ, గో బ్యాక్ ఆర్ఎస్ఎస్ మరియు గో బ్యాక్ హిందుత్వ వంటి నినాదాలు చేస్తూ నిరసనకారులు బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. స్థానిక నివాసితులు, సామాజిక కార్యకర్తలు మరియు మత పెద్దలు ఈ నిరసనలో పాల్గొన్నారు. ఈ బిల్లు వక్ఫ్ వ్యవస్థను బలహీనపరిచి మైనారిటీ ఆస్తులను స్వాధీనం చేసుకునే కుట్ర అని పాల్గొన్నవారు అన్నారు. నిరసన కొనసాగింది, పోలీసులు సంఘటన స్థలంలో మోహరించారు.

## సిఐడి విచారణకు హాజరైన జోగి రమేష్

**విజయవాడ** మాజీ మంత్రి జోగి రమేష్ శుక్రవారం సిఐడి విచారణకు హాజరైయ్యారు. చంద్రబాబు ఇంటిపై దాడి కేసు విచారణలో భాగంగా, పెనమలూరు సిఐడి కార్యాలయం ఆఫీసుకు చేరుకున్నారు. గంటకు పైగా అయనను సిఐడి అధికారులు విచారించారు. విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈరోజు అధికారంలో ఉన్నారు కాబట్టి కేసులు పెట్టి భయపెడుదామని అనుకుంటున్నారేమో.. భయపడను. ప్రజలు మీకు అధికారం ఇచ్చింది మా మీద కేసులు పెట్టడానికి కాదు. ప్రజలు మిమ్మల్ని ఆశీర్వదించారు. మంచి పరిపాలన అందించండి ప్రజలకు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత అబద్ధపు హామీలు ఇచ్చారు, ప్రజల్ని మోసం చేశారు. ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? మిమ్మల్ని గమనిస్తున్నారని అన్నారు.మా మీద కేసులు, పైశాచిక ఆనందం పొందాలని చూసి.. ఎన్నాళ్లు ఆనందపడతారు..? మీరు అధికారంలోకి వచ్చి..ఇసుక దోపిడీకి, ల్యాండ్ కబ్జాలు చేస్తూ మీరు చేసే అక్రమాలు చూస్తున్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్తారు" అన్నారు

## సబ్సీడీపై యంత్ర పరికరాలు ఇవ్వడానికి

# రాష్ట్ర సర్కార్ సిద్ధం

**హైదరాబాద్** వ్యవసాయం అంటే కష్టాలతో కూడుకున్న పని అని అందరికి తెలిసిందేనని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో రైతు మహోత్సవం లో అయన పాల్గోన్నారు. గుత్తా మాట్లాడుతూ ఇక్కడ వున్న వారంతా వ్యవసాయ రంగం నుండి వచ్చినవారే . వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడానికి యాత్రపరికరాలు అవసరం. నేను చదువుకునే రోజుల నుండి వ్యవసాయం చేశా. రాజకీయాల్లో వున్నా వ్యవసాయం చేస్తున్నా . వ్యవసాయ అనుబంధ రంగాల్లో కూడా నాకు అనుభవం వుంది. ఆయిల్ ఫామ్, మామిడి, వరి సాగుచేస్తున్నా . బర్లు, గొర్లు, ఆవులు, కోళ్లు కూడా నా వ్యవసాయ క్షేత్రంలో వున్నాయి. వారానికి రెండు రోజులైనా వ్యవసాయం చేస్తా. అక్కడికి వెళ్తేనే మనసు నిమ్మలంగా ఉంటది. అకాల వర్షాలకు పంటలు దెబ్బతింటున్నాయి . పండిన పంట ఇంటికి వచ్చే వరకు రైతుకు టెన్షనే. బీహార్, ఛత్తీస్ ఘడ్, యూపీ నుండి కూలీలు వస్తున్నారు. విదేశాలనుండి పెద్దఎత్తున ఆయిల్ దిగుమతి చేస్తుంటున్నాం. ఐతే దాన్ని తగ్గించడానికి ఆయిల్ ఫామ్ సాగును రాష్ట్ర సర్కార్ ప్రోత్సహిస్తుందని అన్నారు.యూట్యూబ్ లో చూసి రైతులు సాగులో మెళుకువలు నేర్చుకుంటున్నారు. నేను కూడా సాయంత్రం వేళల్లో చూస్తా . సబ్సీడీ పై యంత్ర పరికరాలు ఇవ్వడానికి రాష్ట్ర సర్కార్ సిద్ధంగా వుంది. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించే విదంగా రాష్ట్ర సర్కార్ ముందుకు పోతుందని అన్నారు.

## పూలేకు నివాళులర్పించిన కలెక్టర్

**విశాఖపట్నం** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా విశాఖలో జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావుతో కలసి పూలమాలాంకరణ చేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెనుడిన వర్గాల అభ్యున్నతి కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. బాలికా విద్యకు ఆయన ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, బాలికలకోసం, వెనుకబడిన వర్గాల కోసం పాఠశాలలు స్థాపించారని చెప్పారు. బాలికల విద్యకు పూలే దంపతులు వేసిన పునాది, నేడు ఫలితాన్ని ఇస్తోందని, మహిళలు కూడా అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు, మహిళోద్ధరణకు కృషి చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతి రావు పూలే అని అన్నారు.

## ఒంటిమిట్ట లో టీటీడీ

# పారిశుధ్య శాఖ సేవలు బేష్...

- దాదాపు 3500 మంది సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులు
- ఎప్పటికప్పుడు కళ్యాణ వేదిక ఆలయం మాడవీధులు పరిశుభ్రంగా ఉంచడానికి కార్యాచరణ.



**ఒంటిమిట్ట** ఆంధ్ర అయోధ్య, ఏకశిలా నగరం అయినా ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుంది ఈ నేపద్యంలో "క్లీన్లి నెస్ ఇస్ నెక్స్ట్ టు గాడ్లి నెస్ "అంటే పరిశుభ్రత దైవత్వం తర్వాత స్థానంలో ఉంటుందని అర్థం.ఈ వాక్యాన్ని జాతి పిత మహాత్మా గాంధీ అన్నారు. ఈ వాక్యాన్ని నిజం చేస్తూ టిటిడి పారిశుద్ధ్య శాఖ వారు టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు, టీటీడీ ఈవో జె శ్యామలరావు, టిటిడి అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి ఆదేశాల మేరకు టీటీడీ జేఈవో వి వీరబ్రహ్మం కార్యాచరణలో టిటిడి హెల్త్ ఆఫీసర్ బి సునీల్ కుమార్ హెల్త్ యూనిట్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలకు శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవానికి తమదైన శైలిలో ఉత్సవాలలో పాల్గొనే భక్తులకు పారిశుద్ధ్య పరంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య శాఖ వారు తమ సేవలను అందిస్తున్నారు.పురవీధులను, వాహనాలు ఊరేగే మాడవీధులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడానికి అహర్నిశలు పాటుపడ్డారు. ఈ మహాక్రతువులో దాదాపుగా 3500 మంది పారిశుద్ధ్య కార్మికులు తమ సేవలను అందిస్తున్నారు. ముఖ్యంగా దాదాపుగా 60 వేల మంది భక్తులు వేచి ఉండడానికి ఏర్పాటుచేసిన 147 గ్యాలరీలలో, 11 ప్రాంతాలలో ఏర్పాటుచేసిన షెడ్లలో అన్న ప్రసాదాలను వాటర్ బాటిళ్ల ను అందిస్తారు. ఆ అన్నప్రసాదాలు స్వీకరించిన తర్వాత వచ్చే చెత్తను అలాగే కాళీ వాటర్ బాటిళ్లను ఎప్పటికప్పుడు ఏరి వేయడానికి పారిశుద్య కార్మికులు ఎల్లవేళలా నిమగ్నమై ఉంటారు.. అధిక సంఖ్యలో భక్తులు గుమ్మి గూడె చోట ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్లను జల్లి, ఫినాయిల్ ను పిచికారి చేసి అంటూ వ్యాధులు ప్రబలకుండా ముఖ్యపాత్ర పోషించారు. పారిశుద్ధ్యనికే అధిక ప్రాధాన్యతను ఇచ్చి భక్తులకు ఇబ్బంది కలగకుండా చూసుకున్నారు. గతంలో కంటే ఈసారి పారిశుద్ధ్య కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయని భక్తులందరూ టిటిడి పారిశుద్ధ శాఖ సేవలు బేష్ బేష్ అంటున్నారు.

## గంగాభవానికి డాక్టరేట్ ప్రధానం



**తిరుపతి** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని ఎస్ గంగాభవానికి డాక్టరేట్ ప్రధానం చేస్తున్నట్టు ఎగ్జామినేషన్ డీన్ ప్రొఫెసర్ జీవనజ్యోతి ఒక ప్రకటనలో తెలియజేశారు. గంగ భవాని గ్రామర్ ఇన్ సి.బి.ఎస్.ఈ ఇంగ్లీష్ కారిక్యులం అట్ సెకండరీ లెవెల్ యాన్ అనలిటికల్ స్టడీ అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని ప్రొఫెసర్ హరి పద్మ రాణి పర్యవేక్షణలో సమర్పించారు.

## ఒంటిమిట్టలో శ్రీ సీతారామ లక్ష్మణులకు

# స్వర్ణ కిరీటాలు



ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామాలయానికి సుమారు రూ.6.60 కోట్ల విలువైన మూడు వజ్రాలు పొదిగిన స్వర్ణ కిరీటాలను, పెన్నా సిమెంట్స్ అధినేత ప్రతాప్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులతో కూడి శుక్రవారం నాడు విరాళంగా అందించారు.దాదాపు 7 కేజీల బంగారంతో తయారు చేసిన ఈ స్వర్ణ కిరీటాలను ఆలయంలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావులకు దాత అందించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ కిరీటాలను శ్రీ సీతారామ లక్ష్మణుల మూలమూర్తులకు అలంకరించారు.

## విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన

# మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి:** చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య మ ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గతంలో వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని అన్నారు. 1827 లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని కలెక్టర్ అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు మంచి విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల ఏర్పాటు, బీసీ స్టడీ సర్కిల్, ఎస్సి స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఒక రాత్రిలో అనూహ్యమైన మార్పులు రానప్పటికి ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నిదానంగా స్పష్టమైన మార్పు కనిపిస్తుందని, మెరుగైన విద్యాబోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటు న్నామని కలెక్టర్ తెలిపారు.మహనీయుల జయంతి ఉత్సవాలలో వచ్చిన వక్తలు అడిగిన వివిధ అంశాలను అధికారులు సంపూర్ణంగా వివరించాలని, మహనీయుల ఆశయాల సాధన కోసం, సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమా లను చివరి అర్హుల వరకు అందే విధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జె.రంగా రెడ్డి, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు ప్రకాశ్, జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎన్. శంకర్, వివిధ ప్రజా ప్రతినిధు లు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సలేశ్వరం జాతర షురూ

**నాగర్ కర్నూలు** తెలంగాణ అమరనాథ్ యాత్రగా గుర్తింపు పొందిన సలేశ్వరం జాతర నేడు ప్రారంభమైంది. నేటి నుంచి మూడు రోజులపాటు నల్లమల అభయారణ్యంలోని సళేశ్వరం జాతర జరగనుంది. వస్తున్నాం లింగమయ్యా అంటూ పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్నారు. లోయ గుహలో వెలసిన లింగమయ్యను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలిరానున్నారు. అయితే గతంలో జరిగిన ప్రమాదాలు, అభయారణ్యంలోని వన్యప్రాణుల సంరక్షణ దృష్ట్యా జాతరకు మూడు రోజులు మాత్రమే భక్తులకు అనుమతి ఇస్తున్నట్టు అధికారులు వెల్లడించారు. ఈ నెల 13వ తేదీ వరకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే భక్తులను అడవిలోకి అనుమతించనున్నట్టు అధికారులు ప్రకటించారు. హెల్త్, ఇతరత్రా శాఖల సిబ్బంది కొరతను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది మూడు రోజులు పాటు మాత్రమే జాతరకు అనుమతిని ఇస్తున్నామని చెప్పారు. సలేశ్వరంలో లింగమయ్యను దర్శించుకోవాలంటే భక్తులు కిలోమీటర్ల మేర కాలినడకన కొండలు, గుట్టలు దాటుకుంటూ సలేశ్వరం గుడివద్దకు సాహసయాత్ర చేయాల్సి ఉంటుంది. ప్రకృతి రమణీయతను ఆస్వాదించడానికి, పుణ్యక్షేత్రముగా ప్రసిద్ధి గాంచిన సలేశ్వరం జాతర పేరుతో సంవత్సరానికి ఒక్కసారే అనుమతి ఇస్తున్నారు. అయితే.. ఏపీ, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తుంటారు.

## బద్వేలులో 54 బస్తాల

# రేషన్ బియ్యం స్వాధీనం

**- ఒకరి అరెస్టు**

**బద్వేలు** బద్వేలు పట్టణం ఆంజనేయ నగర్ లోని ఓ ఇంట్లో 54 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు ఈ కేస్ కు సంబంధించి ఒకరిని అరెస్టు చేశారు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని ప్రభుత్వ గోడౌన్ కు తరలించారు అతనిపై పోలీసులు కేసు నమోదు చేశారు కాగా చాలా సంవత్సరాలుగా అతను రేషన్ బియ్యాన్ని సేకరించి తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు కాగా బద్వేలు పట్టణంలో సునీల్ అనే వ్యక్తి అతని సోదరులు రేషన్ బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు తరలించడంలో ఆరితేరి పోయారు ఈ విషయం అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం

## మహిళల విద్య కోసం పోరాడిన

# గొప్ప సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే

**- ఎంపి కేశినేని కార్యాలయంలో పూలే 199వ జయంతి కార్యక్రమం**



**విజయవాడ :** దేశంలోనే తొలి బాలికా పాఠశాలను ప్రారంభించి మహిళల విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త, సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాయలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజంలో మూఢనమ్మకాలు, అంధవిశ్వాసాలతో నలిగిపోతూ అణగారిన బడుగు బలహీన వర్గాలకు మహాత్మా జ్యోతిరావు పూలే కొత్తదారి చూపించటంతో పాటు, చేయి పట్టి నడిపించారన్నారు. విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అని చాటిచెప్పారని వారి సేవలను కొనియాడారు.. భారతదేశంలో సామాజిక సంస్కరణ ఉద్యమానికి బీజం వేసిన మొదటి మహోన్నతుడు మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. అంబేద్కర్, పూలే గారి ఆదర్శాలకు అనుగుణంగా బడుగు బలహీన వర్గాల వారికి రాజకీయ అధికారాన్ని కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందన్నారు. జ్యోతిరావు పూలే ఆశయ సాధనాల కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు నమ్మిభాను ప్రకాష్ యాదవ్, రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్ సింగం వెంకన్న, మైలవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు,టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాల మాధవ , రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్ (దళితరత్న), రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీముల్లా, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ్ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు, ఎన్టీఆర్ జిల్లా బిసి సెల్ నాయకుడు ఉప్పడి రాము, పశ్చిమ నియోజకవర్గ బిసి సెల్ కార్యదర్శి చింతపల్లి సత్యనారాయణ, ఎన్టీఆర్ జిల్లా ఎమ్.ఎస్.ఎమ్.ఈ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్స్ మాదిగాని గురునాథం, మాజీ కార్పొరేటర్ కాకు మల్లిఖార్జున యాదవ్, బిసి సంఘ నాయకులు పట్నాల హరిబాబుటిడిపి సీనియర్ నాయకులు నరసింహ చౌదరి, నగర అర్బన్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు ఎమ్.డి.ఇర్ఫాన్, 7వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు పటమట సతీష్ చంద్ర, 44వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, 42వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు ముదిరాజు శివాజీ, 43వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు కునికి కొండయ్య, టిడిపి నాయకులు ముదికొండ శివ, బోగవల్లి నాగబాబు, తమ్మిన శేఖర్, ఆర్యకటిక ఉమామహేశ్వరరావు, డబ్బుకొట్టు ఏడుకొండలు, నగరాల సాధికారత కమిటి కన్వీనర్ మరుపిళ్ల తిరుమలేష్, దేవరకళ్యాణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**- ఈసీ నీలం సాహ్నీ**



**అమరావతి :** ఏపీలో త్వరలో ఎన్నికల మోత మోగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి ఏపీ ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ అధికారులకు సూచనలు చేశారు. పంచాయతీరాజ్, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని నీలం సాహ్నీ ఆదేశించారు. రానున్న సంవత్సరంలో ఏపీలో జరిగే ఎన్నిలకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రణాళికా బద్ధంగా మాస్టర్ ట్రైనర్ శిక్షణ, పోలీస్ బలగాలు, ఎలక్ట్రోరల్ రోల్ అంశాలపై దృష్టి పెట్టాలన్నారు.

## బద్వేల్‌లో తెలుగుదేశం పార్టీకి

# పూర్వ వైభవం దిశగా అడుగులు

**- ప్రత్యేక వ్యూహరచనతో ముందుకు సాగుతున్న టిడిపి నేతలు**

**బద్వేలు :** బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి బద్వేలు నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి లు అహర్నిశలు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా ప్రత్యేక ప్రణాళికతో ఎప్పటికప్పుడు ఆయా మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలతో సమాలోచనలు జరుపుతూ పావులు కదుపుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి మండలంలో ను, గ్రామాల్లోను దీటుగా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా విద్యా కమిటీ చైర్మన్ ల ఎంపికలో తమదైన శైలిలో వ్యూహ రచన గావించారు. రితీష్ రెడ్డి తన తాత వీరారెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని పేద ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వింటూ పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నారు. వైసిపి హయాంలో జరిగిన కబ్జాలను వెలికి తీసే దిశగా చర్యలు చేపడుతూ మరోవైపు తెలుగుదేశం పార్టీకి గౌరవం పెంచేదిశగా కార్యకర్తలు నడవాలంటూ హెచ్చరికలు జారీ చేస్తూనే వస్తున్నారు. ఏ కార్యకర్తకు ఆపద వచ్చిన తాను ముందు ఉంటానంటూ.. చేపడుతున్న చర్యల్లో భాగంగా ఏర్పడుతున్న పలు అపోహలను తుడిచిపెట్టే దిశగా రితీష్ రెడ్డి కార్యాచరణను చేపట్టారు.
తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గాను తల్లి విజయమ్మ తో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ గ్రామస్థాయి నుంచి టిడిపిని బలోపేతం చేసే దిశగా సన్నాహాలు చేస్తున్నారు. అంతేకాకుండా బూతు స్థాయిలో కూడా పార్టీ సభ్యత్వాన్ని పెంపొందించేలా బూత్ కార్యకర్తలతో సమాలోచనలు జరుపుతున్నారు. జిల్లాస్థాయిలో సభ్యత్వ నమోదులో బద్వేలును కూడా ముందువరుసలో ఉండేలా చేస్తూ ..మరోపక్క నీటి సంఘాల చైర్మన్ల ల గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలతో చర్చలు జరుపుతూ తెలుగుదేశం పార్టీ కార్యాలయం కళకళలాడుతున్నదని పార్టీ అభిమానులు పేర్కొంటున్నారు.
కూటమి నాయకులను సైతం కలుపుకొని ముందుకు సాగుతున్న రితీష్ రెడ్డి రాబోయే ఎన్నికల్లో.. తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ విజయాన్ని సొంతం చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు ఇప్పటినుంచే కొనసాగిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు

## ధాన్యం తడవకపోవడంతో

# ఊపిరి పీల్చుకున్న రైతులు



**నల్గొండ** గురువారం సాయంత్రం ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో పలుచోట్ల ఈదురు గాలులు బలంగా వీయడంతో.. మామిడి కాయలు రాలిపోయి పంట దెబ్బతింది. అక్కడక్కడ చిరుజల్లులుతో కూడిన వర్షం పడడంతో.. ఐకెపి, పీఏసిఎస్ కేంద్రాల్లో ధాన్యం రాశులను పోసిన రైతుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. ఎక్కడ అకాల వర్షం కురిసి, ఆరుగాలం కష్టపడి పండించిన పంట తడిసి పోతుందేమోనని రైతులు భయభ్రాంతులకు గురయ్యారు. అదృష్టపు శాత్తు అక్కడక్కడ చిరుజల్లులు మాత్రమే పడడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల

# నిరసన కార్యక్రమం

**- ఎమ్మిగనూరు డిపోలో ఎర్ర బ్యాడ్జీలతో గేట్ మీటింగ్, మహా ధర్నా**







**ఎమ్మిగనూరు** ఏపీ పీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోలో ఉద్యోగులు శుక్రవారం నాడు మహా ధర్నా నిర్వహించారు. డిపో ఆవరణలో ఎర్ర బ్యాడ్జీలు ధరించి గేట్ మీటింగ్ ద్వారా తమ న్యాయమైన డిమాండ్లపై ఘనంగా నిరసన వ్యక్తం చేశారు. ప్లే కార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమం డిపో అధ్యక్షుడు ఎస్.ఎం. రఫీక్, కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ ల సమన్వయంతో నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.పి.ఎం. సాహెబ్ ప్రసంగిస్తూ, “రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పిటిడి ఉద్యోగుల సమస్యలపై ఇప్పటికే గత ఏడాది నవంబర్ 5న గౌరవ మేనేజింగ్ డైరెక్టర్‌కు మెమొరాండం అందజేశాం. సమస్యలు పరిష్కరించకపోవడంతో మళ్లీ మార్చి 25న మరోసారి మెమొరాండం ఇచ్చాం. అయినప్పటికీ స్పందన లేకపోవడం దురదృష్టకరం,” అని విమర్శించారు. రాబోవు కాలంలో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు అందరూ సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి సిద్ధం కావాలని కోరారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

**- నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ**



**నరసరావుపేట :** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పల్నాడు రోడ్ లోని జ్యోతిరావు పూలే విగ్రహనికి పల్నాడు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ కార్యాలయలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీసీ కార్పొరేషన్ ద్వారా వివిధ చేతి వృత్తుల వారికి స్థానిక ఎమ్మెల్యే మరియు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సబ్సిడీ రుణాల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహిళలుకు విద్యా అవకాశాలు కల్పించడంలో ఎనలేని కృషి చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం మనందరికీ ఆదర్శమని నాటి సమాజంలో మహిళల పాఠశాలకు వెళ్లి చదువుకొని అవకాశాలు లేని సమయంలో తన భార్య సావిత్రిబాయి పూలేతో మొట్టమొదట మహిళా పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళలను విద్యా వికాశాలను కల్పించిన మహోన్నతమై వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. కులం, మతం పేరుతో సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తున్న నాటి రోజుల్లో సమ సమాజ స్థాపనకు కృషి చేసి మానవులంతా ఒకటే అని చాటి చెప్పిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. సమాజంలో నిరక్షరాస్యత పారద్రోలి వివేకవంతులు అయినప్పుడే సమాజం అనేక రుగ్మతల నుండి బయటపడి నవసమాజ స్థాపన జరుగుతుందని నమ్మిన వ్యక్తిగా పూలే ఆదిశగా తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. నేటి సమాజం తరం ఇలాంటి మహానుభావుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని చెడు రుగ్మతల నుండి బయట పడాలని కోరారు. అదే స్ఫూర్తితో రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని ఎన్నో యూనివర్సిటీలు నెలకొల్పారని స్పష్టం చేశారు. వెనుకబడిన వర్గాలకు దళితులకు సంక్షేమ హాస్టలను ఏర్పాటు చేసి ఎందరోకొ చదువుకునే అవకాశాలను కల్పించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బాసర ట్రిపుల్ ఐటీలో

# కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన

**- అదనపు బాధ్యతలకు ముకుమ్మడి రాజీనామా**

**నిర్మల్** బాసర ట్రిపుల్ ఐటీ లో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసరల్ఉ నిరసనకు దిగారు. బాసర ట్రిపుల్ ఐటీ ప్రధాన ద్వారం ముందు విధులను సుమారు 73 మంది కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు బహిష్కరించి భైఠాయించారు. గురువారం హైదరాబాదులో హైయర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ముట్టడికి యత్నించిన అసిస్టెంట్ ప్రొఫెసర్లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడంపై నిరసన వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 21 ని వెంటనే రద్దు చేయాలని, గత 15 సంవత్సరాల నుండి విధులు నిర్వర్తిస్తున్న తమను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత ఇవ్వాలని కోరుతూ ఆందోళనకు దిగారు. తమ న్యాయపరమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించకపోతే బాసర త్రిపుల్ ఐటీని స్తంభింప చేస్తామని హెచ్చరించారు.

# అడవిలో తప్పిపోయిన నలుగురు మహిళలు

**- సురక్షితంగా గ్రామానికి చేర్చిన పోలీసులు**

**నిర్మల్** తునికాకు సేకరణకు వెళ్లిన నలుగురు మహిళలు తప్పిపోయని ఘటన మామడ మండలంలో జరిగింది.

తునికాకు సేకరించేందుకు కప్పనపెల్లి గ్రామ మహిళలు గురువారం వెళ్లారు. వాళ్లంతా కనిపించకుండా పోవడంతో ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ రాజేష్ మీనా రంగంలోకి దిగి సాంకేతిక సహాయంతో భీమన్న గుట్టపై మహిళలు ఉన్నట్లు గుర్తించారు. హిళలను సురక్షితంగా గ్రామానికి తరలించారు. మహిళలను కాపాడటంలో శ్రమించిన పోలీసు బృందాలను ఎస్పి అభినందించారు. మహిళలను రక్షించిన ఎస్పీకి, పోలీసు సిబ్బందికి గ్రామస్థులు పూలతో స్వాగతం పలికారు.

# సిరిసిల్లలో ప్రోటోకాల్ వివాదం రేగింది

అఫెరల్ పార్కులో టెక్స్ స్టోర్ ప్రారంభోత్సవంలో అధికారులు ప్రోటోకాల్ పట్టించుకోలేదు. వేదికపై ఏర్పాటు చేసిన ప్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే కేటిఆర్ పేరు లేకపోవడంతో విమర్శలు వచ్చాయి. మంత్రులు శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ రాకముందే అధికారులు వేదికపై ఉన్న ప్లెక్సీని తొలగించారు.
హడావిడిగా ప్లెక్సీ తొలగింపుతో ప్లెక్సీ చినిగిపోయింది. ప్లెక్సీ లో స్థానిక ఎమ్మెల్యే కేటిఆర్ తోపాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పోటో లేకపోవడాన్ని గుర్తించి అధికారులు తొలగించారు. కావాలనే ఎమ్మెల్యే ఫోటో పెట్టలేదని బిఆర్ఎస్ విమర్శలు గుప్పించింది.

# హనుమంతుడు లేని రామాలయం

**- ఒంటిమిట్ట శ్రీరాముడు**

**కడప :** రామాలయం లేని ఊరు.. హనుమంతుడు లేని రాములోరి ఆలయం ఉండదనేది పెద్దలు చెప్పే మాట. కానీ హనుమంతుడు లేని రామాలయం ఒకటుందని.. అది కూడా మన ఆంధ్రప్రదేశ్‌లో కొలువై ఉందని తెలుసా.. అదే వైఎస్ఆర్ కడప జిల్లాలోని ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయం. అన్ని ఆలయాల్లో సీతారామలక్ష్మణ ఆంజనేయస్వాములు దర్శనమిస్తే.. ఇక్కడ మాత్రం ఆంజనేయస్వామి ఉండరు. దాని వెనుక కూడా ఆసక్తికరమైన కథ ఉంది. ఆంజనేయస్వామిని కలవకముందే.. ఈ ప్రాంతంలో శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు సంచరించారని.. అందుకే ఆలయంలో ఆంజనేయుడి విగ్రహం ఉండదనేది స్థానికులు చెప్పే మాట. ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయంలో ఒకే శిలపై సీతారామ లక్ష్మణ దేవతామూర్తుల విగ్రహాలు ఉంటాయి. అందుకే ఒంటిమిట్టను ఏకశిలానగరం అని కూడా పిలుస్తారు. త్రేతాయుగంలో సీతాలక్ష్మణ సమేతుడైన శ్రీరాముడు దండకారణ్యంలో సంచరిస్తూ ఇక్కడకు వచ్చారని పురాణాలు చెప్తున్నాయి. ఆ సమయంలో సీతాదేవికి బాగా దప్పిక వేసిందని.. సీతాదేవి దప్పిక తీర్చేందుకు శ్రీరాముడు భూమిలోనికి బాణం వేస్తే నీటిబుగ్గ పుట్టిందని పురాణాల్లో ఉంది. అదే ఒంటిమిట్ట రామతీర్థం అయ్యిందని చెప్తుంటారు. ఇక ఈ ఆలయం పేరుపైనా అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. కోదండరామస్వామి ఆలయాన్ని మిట్టమీద నిర్మించారని.. అందుకే ఒంటిమిట్ట రామాలయం అని పేరు వచ్చిందని కొంతమంది చెప్తుంటారు. అయితే ఒంటుడు, మిట్టుడు అనే ఇద్దరు రామభక్తులు ఈ గుడిని నిర్మించారని.. వారి పేరుమీద ఒంటిమిట్ట రామాలయం అయ్యిందనేది మరో వాదన. సీతారాముల కళ్యాణం తర్వాత మృకండ మహర్షి, శృంగి మహర్షి యాగ రక్షణ కోసం శ్రీరామలక్ష్మణులు ఇక్కడకు వచ్చారని.. అందుకు ఆ మహర్షులు సీతారామ లక్ష్మణుల విగ్రహాలను ఇక్కడ ఏర్పాటు చేయించారని మరో కథనం. ఆ విగ్రహాలకు తర్వాత కాలంలో జాంబవంతుడు ప్రాణ ప్రతిష్ట చేశాడని మరికొందరి నమ్మకం. ఒంటిమిట్ట రామాలయంలో సీతారాముల కళ్యాణం రాత్రి వేళ ఎందుకు జరుగుతుందనే దానికి కూడా ఆసక్తికరమైన కథ ఉంది. అది కూడా శ్రీరామనవమి రోజున కాకుండా చైత్ర శుద్ధ పౌర్ణమి రాత్రి జరుగుతుంది. పురాణాల ప్రకారం విష్ణుమూర్తి, లక్ష్మీదేవి వివాహం పగలు జరిగినప్పుడు, చంద్రుడు తన సోదరి లక్ష్మీదేవి పెళ్లిని చూడలేకపోయానని విష్ణువుతో మొరపెట్టుకున్నాడట.

దీంతో "నీ కోరిక రామావతారంలో తీరుతుంది" అని మహా విష్ణువు వరమిచ్చాడు. ఆ ప్రకారం ఒంటమిట్టలో సీతారాముల కళ్యాణం వెన్నెల వెలుగుల్లో నిర్వహిస్తారు. ఇక ఒంటిమిట్ట ఆలయ గోపురాలు చోళ శైలిలో, రంగమంటపం విజయనగర శిల్పకళా వైభవాన్ని ప్రతిబింబిస్తాయి. 32 స్తంభాలతో కూడిన రంగమంటపం, 160 అడుగుల ఎత్తైన గోపురం దీని సౌందర్యాన్ని మరింత ఆకర్షణీయంగా చేస్తాయి.

# వేంపాడు గ్రామంలో హోం మంత్రి అనిత మార్నింగ్ వాక్

**అనకాపల్లి** నక్కపల్లి మండలం వేంపాడులో హెం మంత్రి అనిత శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్ చేసారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి,నివాళులు అర్పించారు. వాకింగ్ చేస్తూ ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మార్నింగ్ వాక్ లో అన్ని వర్గాల ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వేంపాడు ప్రజలుఅడుగడుగున మంత్రికి హారతులతో స్వాగతం పలికారు. వేంపాడులో సీసీ రోడ్డు అవసరమని మంత్రి గుర్తించారు. వేంపాడు రామాలయం వీధిలో సీసీ రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు.

# రజతోత్సవ సభకు 3వేల బస్సులు

**వరంగల్ :** ఈనెల 27న వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ జరగాల్సి ఉంది. ఈ సభ ద్వారా మరోసారి గులాబి శ్రేణుల్లో ఉత్సాహం తేవాలి చూస్తున్నారు కేసీఆర్. కానీ అది అసాధ్యం అనిపిస్తోంది. సభకు రోజులు దగ్గరపడినా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం లేదు. కేవలం బీఆర్ఎస్ హడావిడి మాత్రం కనపడుతోంది. రోజుకి ఒక జిల్లా నేతలతో ఫామ్ హౌస్ లో కేసీఆర్ సమావేశం అవుతున్నారు. పార్టీ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నారు. నేతలు వెళ్తున్నారు, వస్తున్నారు, కేసీఆర్ మాటలు వింటున్నారు కానీ.. సభపై ఎవరికీ ఉత్సాహం లేదని మాత్రం తెలుస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ సభలకోసం విచ్చలవిడిగా ప్రభుత్వ సొమ్ము ఖర్చు చేసిందని కాంగ్రెస్ తీవ్రంగా విమర్శించింది. బీఆర్ఎస్ ని పొరుగు రాష్ట్రాల్లో విస్తరించేందుకు, అప్పట్లో బస్సు యాత్రలు చేసిన కేసీఆర్.. సీఎం హోదాలో ఆ యాత్రలను చేపట్టారు. ప్రభుత్వ ఖజానా నుంచే సొమ్ము చెల్లించి పార్టీకి సోకులు చేసుకున్నారని తెలుస్తోంది. తాజాగా బీఆర్ఎస్ సభకోసం చేస్తున్న ఖర్చుపై కూడా సోషల్ మీడియాలో సెటైర్లు పడుతున్నాయి. పార్టీ సభ కోసం తెలంగాణ ఆర్టీసీ నుంచి 3 వేల బస్సులకోసం 8 కోట్ల రూపాయలు బీఆర్ఎస్ అడ్వాన్స్ గా ఇచ్చిందనే వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇదంతా ఎవడబ్బ సొమ్మంటూ కాంగ్రెస్ అనుకూల సోషల్ మీడియా అకౌంట్ల నుంచి కౌంటర్లు పడుతున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు దోచుకున్న సొమ్ముని ఇప్పుడిలా విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారని అంటున్నారు.

పింక్ పార్టీ సభ కోసం 8 కోట్ల రూపాయలతో బస్సులా?

ఏం కష్టం చేసి ఇన్ని కోట్లు సంపాదించిన్రురా పింకీస్?

బీఆర్ఎస్ రజతోత్సవ సభకోసం ఇటీవల వెరైటీ ప్రచారం మొదలు పెట్టారు. కీలక నేతలంతా గోడలపై వాల్ పెయింట్స్ వేస్తూ ప్రచారం మొదలు పెట్టారు. బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా గోడలపై కుంచె పట్టి కేసీఆర్ పేరు రాశారు. దీనిపై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ నడుస్తోంది. దొరల వద్ద తన ఆత్మాభిమానాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ తాకట్టు పెట్టారని, ఒక జాతీయ పార్టీకి తెలంగాణ రాష్ట్ర అధినేతగా ఉన్న ఆయన, చివరకు కేసీఆర్ తో చేతులు కలిపి ఆయన భజన చేస్తున్నారని ఎద్దేవా చేశారు నెటిజన్లు. బీఆర్ఎస్ అధికారంలో ఉంటే రజతోత్సవ సభ పెద్ద ఎత్తున జరిగేది. అయితే ఇప్పుడు పార్టీ ప్రతిపక్షంలో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ని దూరం పెట్టిన ప్రజలు, లోక్ సభ ఎన్నికల్లో అసలు పట్టించుకోలేదు. దీంతో ఆ పార్టీకి ప్రజల్లో ఉన్న క్రెడిబిలిటీ ఏంటో స్పష్టమైపోయిందని అంటున్నారు కాంగ్రెస్ నేతలు. రజతోత్సవ సభ అంటూ జనంలోకి వచ్చినా, సభా వేదికపై కేసీఆర్ రెచ్చిపోయినా ఎవరూ నమ్మే పరిస్థితి లేదంటున్నారు. 2023 ఎన్నికల సందర్భంగా కేసీఆర్ సభలకు జనాల్ని పోగు చేశారు, సభలు విజయవంతం అయ్యాయని చెప్పుకున్నారు, కానీ సభలకు వచ్చిన జనం బీఆర్ఎస్ కి మాత్రం ఓట్లు వేయలేదు. సభలకు హాజరైన వారిని చూసి, ఫలానా అభ్యర్థి విజయం ఖాయం అని అక్కడికక్కడే చెప్పేసిన కేసీఆర్, తాను పోటీ చేసిన స్థానంలోనే ఓడిపోవడంతో షాకయ్యారు. చాన్నాళ్లుగా ఆయన ప్రజలకు దూరంగా ఫామ్ హౌస్ లోనే ఉంటున్నారు. అసెంబ్లీకి వచ్చినా మొక్కుబడిగా మాట్లాడి వెళ్లిపోయారు. కనీసం ఈ సభలో అయినా నిజాలు మాట్లాడతారా..? గతంలో చేసిన తప్పుల్ని ఒప్పుకుంటారా..? ప్రజలు తమని ఎందుకు దూరం పెట్టారనే విషయాన్ని పరిగణలోకి తీసుకుంటారా..? వేచి చూడాలి.

# చెన్నై డైరక్టర్లకు ఏమైంది

**చెన్నై :** ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో తెలుగు హీరోల హవా ఎక్కువైపోయింది. బాలీవుడ్ హీరోలను డామినేట్ చేస్తూ మన హీరోలు వరుస సక్సెస్ లను సాధించడమే కాకుండా వాళ్లకంటు ఒక సపరేట్ ఇమేజ్ ను కూడా క్రియేట్ చేసి పెట్టారు. ఇక రాజమౌళి ప్రభాస్ చేసిన బాహుబలి( సినిమాతో తెలుగు సినిమా స్థాయి అనేది అమాంతం పెరిగింది. ఇప్పటివరకు ఏ ఒక్క పాన్ ఇండియా సినిమా వచ్చినా కూడా తెలుగు సినిమాలు క్రియేట్ చేస్తున్న రికార్డులను బ్రేక్ చేయలేకపోతున్నాయి. ఇక ఇలాంటి క్రమంలోనే ఇండియాలో ఉన్న ప్రతి ఒక్క దర్శకుడు కూడా మన హీరోలతో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తూ ముందుకు సాగుతున్నారు. మరి మన హీరోలు వాళ్ళ కథలు నచ్చితే ఇతర భాషల్లో ఉన్న దర్శకులకు అవకాశాలను ఇస్తున్నారు. ముఖ్యంగా తమిళ్ దర్శకులకు ఎక్కువగా అవకాశాలను ఇస్తూ ముందుకు సాగుతున్నారు? ఇక ఈ మధ్యకాలంలో మన హీరోలతో తమిళ్ దర్శకులు చేసిన సినిమాలేవి కూడా పెద్దగా సక్సెస్ అయితే సాధించలేకపోతున్నాయి.

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా వచ్చిన బ్రోని సినిమాని తమిళ్ డైరెక్టర్ అయిన సముద్ర ఖనిడైరెక్ట్ చేశాడు. ఈ సినిమా ఆశించిన మేరకు విజయాన్ని సాధించలేదు. ఇక దాంతోపాటుగా రీసెంట్ గా శంకర్ డైరెక్షన్ లో రామ్ చరణ్ హీరోగా వచ్చిన 'గేమ్ చేంజర్'సినిమా కూడా ఈ సంవత్సరం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి ఆశించిన మేరకు విజయాన్ని సాధించకపోవడమే కాకుండా రామ్ చరణ్ కు బ్యాడ్ నేమ్ కూడా తీసుకొచ్చింది? మరి ఇలాంటి క్రమంలో ప్రస్తుతం అల్లు అర్జున్ అట్లీ తో సినిమా చేస్తున్నాడు. మరి ఈ సినిమా ఎంతవరకు సక్సెస్ సాధిస్తుంది. అల్లు అర్జున్ కెరీయర్ ను ఎంతవరకు ముందుకు తీసుకెళ్తుంది. ఆయనకి ఇండియా సినిమా ఇండస్ట్రీ లో ఒక స్టాండర్డ్ అయితే ఉంది. మరి ఆ స్టాండర్డ్ ని అందుకొని ఈ సినిమా ముందుకు సాగుతుందా లేదంటే బాక్సాఫీస్ వద్ద భారీగా బోల్తా కొడుతుందా అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది? ఇక రీసెంట్ గా అల్లు అర్జున్ బర్త్ డే సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన ఒక వీడియోని రిలీజ్ చేశారు. మొత్తానికైతే ఈ సినిమా తొందర్లోనే రెగ్యులర్ షూట్ జరుపుకోబోతుంది అనే హింటు కూడా ఇచ్చారు. మరి ఏది ఏమైనా కూడా ఈ సినిమాతో అల్లు అర్జున్ ఎలాంటి సక్సెస్ ని సాధిస్తాడు. పుష్ప 2 సినిమాను మించి భారీ విజయాన్ని అందుకుంటాడా? లేదా అనేది తెలియాలంటే మాత్రం ఈ సినిమా రిలీజ్ అయ్యేంతవరకు వెయిట్ చేయాల్సిందే.

# అపర భగీరథుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య

## - నేడు ఆయన వర్ధంతి



ఇంకొద్ది క్షణాల్లో ఈ వంతెన కూలిపోతున్నది... రైలును ఆపండి అంటూ కేకలు వేసి ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన సునిశిత మేధావి వె??క్షగుండం విశ్వేశ్వరయ్య. మేం మాటలతో కాలయాపన చేశాం..మీరు నిరంతర క్రియాశూరులై నవభారత నిర్మాణా నికి కృషి చేసిన మహనీయులంటూ 1961 సెప్టెంబర్ 15న బెంగుళూరులో జరిగిన విశ్వేశ్వరయ్య శతాబ్ది వేడుకల్లో అప్పటి ప్రధాని నెహ్రూ చేత ప్రశంసలు పొందిన అపర భగీరథుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య పూర్వీకు లు బేస్తవారపేట మండలం మోక్షగుండం గ్రామానికి చెందినవారే. శ్రీనివాసశాస్త్రి, వెంకటలక్ష్మమ్మలకు 1861 సెప్టెంబర్ 15న విశ్వేశ్వరయ్య జన్మించాడు. తల్లిదండ్రులు మోక్షగుండం గ్రామం నుంచి కర్నాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లా చిక్‌బల్లాపూ ర్ సమీపంలోని ముద్దనహళ్లికి వెళ్లి స్థిరపడ్డారు. ప్రాథమిక విద్య చిక్‌బల్లాపూర్‌లో సాగింది. తన 15వ ఏటనే తండ్రిని కోల్పో యిన విశ్వేశ్వరయ్య మేనమామ రామయ్య ప్రోత్సాహంతో బెంగుళూరు సెంట్రల్ కాలేజిలో 1880లో ఎం.ఎలో ప్రథమస్థానంలో పాసయ్యాడు. గణితంలో ప్రతిభ కలిగిన విశ్వేశ్వరయ్యను మైసూరు రాజ్య దివాను రంగయ్య గుర్తించి ప్రభుత్వానికి సిఫారస్సు చేసి స్కాలర్‌షిప్ ఇప్పించారు. ఆ ఉపకార వేతనంతో ఆయన పూణే వెళ్లి ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. దీంతో బొంబాయి రాష్ట్ర ప్రభుత్వం నేరుగా పబ్లిక్ వర్క్స శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా నియమించింది. మరుసటి ఏడాది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా నియమితులయ్యారు. ఆంగ్లపాలకులు విశ్వేశ్వరయ్య కార్యదీక్షను గుర్తించి ప్రపంచ జలాశయాల్లో ఒక్కటైన సుక్కూర్ బరాజ్ నిర్మాణానికి ఇంజనీర్‌గా నియమించారు. దీంతో సింధూనది నీరు సుద్నోరుకు చేరేలా చేశాడు. ఆ నది నీరు వడగట్టడానికి ఒక వినూత్న విధానం రూపొందించారు. దాహరి దగ్గర నంబనది మీద సైఫన్ పద్ధతిన కట్ట నిర్మించారు. అక్కడ విశ్వేశ్వరయ్య మేధాశక్తితో ఆటో మేటిక్ గేట్లు నిర్మించి సమస్య తొలగించి అందరిని ఆశ్చర్యపరచారు. 1909లో మై సూర్ ప్రభుత్వం ఆయనను చీఫ్ ఇంజనీర్ గా నియమించింది. కృష్ణరాజసాగర్ డ్యాం డిజైన్ ఆయన ఆధ్వర్యంలోనే నిర్మాణం జరిగింది. దేశం లోనే తొలిసారిగా నీటి వృధాని అరికట్టేందుకు నూతన చర్యలను చేపట్టారు. వర్షపు నీటిని ప్రాజెక్టుల ద్వారా నిలుపుదల చేయడం, ప్రవ హించే నీటిని అనకట్టలు, ఉక్కు తలు పుల ద్వారా అరికట్టడానికి రూపకల్పన చేసి తన ఆధ్వర్యంలోనే నిర్మా ణాలు చేపట్టారు. హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ డ్రైనేజీ పద్ధతులకు రూప కల్పన చేసిందీ కూడా ఆయనే. ప్రముఖ ఇంజినీర్లు అయిన కె.ఎల్.రావు, జాఫర్ అలీలు కూడా ఆయన సహాయ సహకారాలు తీసుకున్న వారే. విశ్వేశ్వరయ్యకు 1948 లో మైసూర్ ప్రభుత్వం డాక్టరేట్ ఎల్.ఎల్. డి ఇచ్చి సత్కరించింది. అలాగే బాంబే, కలకత్తా, బెనారస్, అలహాబాద్ తదితర యూనివర్శిటీలు డాక్టరేట్ పురస్కారాలను అందజేశాయి. భారత ప్రభుత్వం 1955లో భారతరత్న అవార్డును ప్రధానం చేసి ఘనంగా సన్మానించింది. ఆయన ఇండి యన్ ఇరిగేషన్ కమిషన్ సభ్యులుగా, కర్నా టకలో చీఫ్ ఇంజనీరుగా అనేక బాధ్య తలను నిర్వహించి సివిల్ ఇంజనీరిం గ్‌లో అప్పట్లోనే నూతన వరవడులను సృష్టించి ప్రపంచ స్థాయిలో రికార్డులు సాధించారు. ఏప్రిల్ 12న 1962 లో విశ్వేశ్వరయ్య దివంగతులయ్యారు. అయితే ఆయన పుట్టినరోజు సెప్టెంబర్ 15వ తేదీన ఇంజనీర్స్ డేగా జరుపుకుంటున్నారు.

ఆయన పూర్వీకులు పూజించే దేవాలయం మోక్షగుండం ముక్తేశ్వరాలయం నేటికి భక్తులతో ప్రత్యేక పూజ లు అందుకుంటుంది. మోక్షగుండం విశ్వేశ్వరయ్య పూర్వీకుల గ్రామం మోక్షగుండం గ్రామస్థులంటే కర్నాటక రాష్ట్రంలో చాలా గౌరంగా చూస్తారు. విశ్వేశ్వరయ్య 102 సంవత్సరాలు జీవించి ఇంజనీరింగ్ రంగా నికే పితామహుడయ్యారు.

# శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం

## - నేడు హనుమాన్ జన్మోత్సవం

మన పండుగల్లో హనుమాన్ జయంతి ముఖ్యమైంది. హనుమంతుని జయంతిని చైత్ర శుద్ధ పౌర్ణమి నాడు జరుపుకుంటారు. ఈ రోజున హనుమద్భక్తులు రోజంతా ఉపవాసముండి, హనుమన్ చాలిసా పఠనం, రామనామ జపం చేస్తారు హనుమంతుని జన్మవృత్తాంతం శివమహాపురాణం, రామాయణం, పరాశిర సంహిత మొదలైన గ్రంథాలలో అనేకానేక గాధలతో వివరించబడి వుంది .హిందూ పురాణ కథల ప్రకారం పుంజికస్థల అనే అప్సరస అంజన అనే వానర కాంతగా జన్మించెను. కేసరి అనే వానరవీరుడు ఆమెను పెళ్ళాడెను. వారు సంతానము కొరకు భక్తితో శివుని ఆరాధించిరి. అప్పుడు వాయుదేవుడు శివుని తేజమును పండు రూపములో అంజనకొసగెను. అంజనకు జన్మించిన సుతుడే ఆంజనేయుడు. కేసరి నందనుడనీ, వాయుదేవుని అనుగ్రహముతో జన్మించినందున వాయుసుతుడనీ కూడా అంటారు. ఈ పండుగ ద్వైత సంప్రదాయము ననుసరించి మాధ్యులకు ప్రధానమైనది. వారు హనుమంతుని 'ముఖ్య ప్రాణ దేవరు' అని పిలుస్తారు. హనుమంతుని ఉపాసకులు కూడా ఈ పండుగ జరుపుకుంటారు. శ్రీరామనవమితో పాటు కొందరు ఈ జయంతి జరుపుటను కూడా ఉంది. పరాశర సంహిత అనే గ్రంథం ప్రకారం ఆంజనేయుడు వైశాఖ బహుళ దశమి, శనివారం జన్మించారని తెలిపారు.

అదే రోజున కొంతమంది హనుమజ్జయంతి జరుపుకుంటారు అయితే కొన్ని ఐతిహ్యాల ప్రకారం చైత్ర పౌర్ణమి నాడు నికుంభుడు తదిరత రాక్షసులను సంహరించి హనుమంతుడు విజయం సాధించినట్లు కనిపిస్తుంది. ఈ కారణంగా ఆ రోజు హనుమద్ విజయోత్సవం చేసుకునే సంప్రదాయం కొన్ని చోట్ల ఉంది. దీన్ని ఉత్తరాదిలో హనుమజ్జయంతిగా చేసుకుంటారు.




# గుజరాత్ టార్గెట్‌గా అడుగులు

భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపు వచ్చింది. గుజరాత్ వేదికగా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో అగ్రనేతలంతా కలిసి రోడ్ మ్యాప్ రెడీ చేశారు. పార్టీని ప్రక్షాళన చేయడానికి నాయకులంతా సిద్ధమయ్యారు. అధికారానికి దూరమై దశాబ్ధం దాటిపోగా.. పార్టీని గద్దెనెక్కించడానికి కార్యవర్గమంతా కష్టపడాలని దిశానిర్దేశం జరిగింది. ఇప్పుడిక కాంగ్రెస్ సంకల్పం మరింత బలంగా తయారయ్యిందనే టాక్ వినిపిస్తోంది. కాంగ్రెస్‌లో వచ్చిన కొత్త ఉత్సాహంతో రాబోయే రోజుల్లో రాజకీయం మరింత వేడెక్కనుంది. బిజెపి కంచుకోటలో కీలక సమావేశాన్ని నిర్వహించిన భారత జాతీయ కాంగ్రెస్ వ్యూహాలను మార్చుతోంది. దశాబ్ధం పైగా కేంద్రంలో అధికారానికి దూరమైన పార్టీని తిరిగి గద్దెనెక్కించడానికి సిద్ధమయ్యింది. ప్రధాని మోడీ సొంత గడ్డ గుజరాత్ వేదికగా భారత జాతీయ కాంగ్రెస్ అచిఅ, ంఎఅఅ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకులంతా ఏప్రిల్ 8న గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో సమావేశమయ్యారు. గుజరాత్ రాష్ట్రంలో గత 30 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ గెలవలేదు. అయితే, కాంగ్రెస్ కొత్త ప్లాన్ అక్కడి నుండే మొదలుపెట్టాలనే ఉద్దేశంతో.. ఏప్రిల్ 8, 9 తేదీల్లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 84వ జాతీయ సమావేశంలో తదుపరి రాజకీయ వ్యూహాలకు రోడ్ మ్యాప్ రెడీ చేశారు. గత 64 సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం గుజరాత్‌లో జరగడం ఇదే మొదటిసారి. సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను ఓన్ చేసుకుంటున్న భారతీయ జనతా పార్టీ అసలు స్వరూపం వేరంటూ కాంగ్రెస్ అగ్రనేతలంతా ఈ వేదికపై విరుచుకుపడ్డారు. మహాత్మా గాంధీతో పాటు పటేల్, నెహ్రూలకు అసలు వారసులం మేమేనంటూ కాంగ్రెస్ మరోసారి బల్లగుద్ది చెప్పింది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో కొంత మెరుగైన ప్రదర్శన చేసిన కాంగ్రెస్.. తర్వాత జరిగిన పలు రాష్ట్రాల ఎన్నికల్లో పరాజయాల నుండి కోలుకోవడానికి ఇదొక కీలక వేదికగా మారింది. ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సిడబ్ల్యుసి సమావేశంలో.. కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు, కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యులతో సహా 169 మంది నేతలు పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీలను సంస్థాగత కేంద్రంగా ఎలా మార్చాలనే దానిపై ఈ వేదిక కీలకంగా చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే, రణదీప్ సుర్జేవాలా నేతృత్వంలోని 15 మంది సభ్యుల ముసాయిదా కమిటీ ఈ సమావేశానికి సంబంధించిన తీర్మానాలను ఖరారు చేశాయి. వీటిలో.. మొత్తం రాజకీయ, సంస్థాగత పరిస్థితులపై ఒక ముసాయిదా తయారుచేయాగా.. మరొకటి, ప్రత్యేకంగా గుజరాత్‌పై తీర్మానం చేశారు. ఇక, ఈ తాజా సమావేశంలో భాగంగా.. పార్టీ భవిష్యత్తు ప్రణాళికలు, కీలకమైన జాతీయ విషయాలు, అంతర్గతంగా సంస్థాపరమైన అంశాలు, రాబోయే ఎన్నికల వ్యూహాలపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ కీలక చర్చలు చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సిపిపి చైర్‌పర్సన్ సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ.. ఇతర ప్రముఖ కాంగ్రెస్ నాయకులంతా పాల్గొన్నారు. ఈ సమావేశాల మొదటి రోజున సర్దార్ పటేల్ స్మారక చిహ్నం వద్ద కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరగ్గా.. ఇక్కడ సీనియర్ నాయకులు సంస్థాగత పునరుద్ధరణకు సంబంధించిన నిర్ణయాలు తీసుకున్నారు. తర్వాత ఏప్రిల్ 9న.. సబర్మతి నది ఒడ్డున ప్రతినిధుల సమావేశం జరిగింది. ఇక్కడ 17వందల 25 మంది ఏఐసీసీ సభ్యులతో సహా దాదాపు 2 వేల మంది ప్రతినిధులు పార్టీ రూపొందించిన కొత్త రోడ్‌మ్యాప్‌పై ఆమోద ముద్ర వేశారు. నేతలకు భవిష్యత్ ప్రణాళికలపై స్పష్టత ఇచ్చారు అగ్రనేతలు. ఇందులో సైద్ధాంతిక శిక్షణ, సోషల్ ఇంజనీరింగ్, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను ఎదుర్కోవడం, పార్టీ అనుకూల కథనాన్ని రూపొందించడం.. ఎన్నికలు, నిధులు, మీడియా, సోషల్ మీడియా, పార్టీ ఆస్తులు, వాటి నిర్వహణకు సంబంధించిన అంశాలను కూడా చర్చించారు. ఇప్పటికే, కేంద్ర నాయకత్వం ఢిల్లీలో మూడు బ్యాచ్‌లుగా 862 జిల్లా అధ్యక్షులతో సమావేశం అయ్యింది. రాబోయే రోజుల్లో వారి అధికారాన్ని ఎలా నిర్వహించాలనే దానిపై కీలక చర్చలు జరిగాయి. సమావేశంలో ఖర్గే, రాహుల్ గాంధీలు పార్టీలో వికేంద్రీకరణకు పూర్తి మద్దతు ఇచ్చినట్లు తెలుస్తోంది. అలాగే, గ్రౌండ్ లెవల్లో ఆఫీస్ బేరర్ల నియామకం, తొలగింపులపై కఠిన నిర్ణయాలు తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇక, రాష్ట్ర స్థాయి నాయకులు ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించకుండా హెచ్చరికలు కూడా జారీ చేసినట్లు సమాచారఅభ్యర్థుల ఎంపికలోనూ కచ్చితమైన దిశానిర్దేశాలు జరిగాయి. జిల్లా అధ్యక్షులకు ఫుల్ పవర్స్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక నుంచి, కేంద్ర నాయకత్వం, జిల్లా అధ్యక్షుల మధ్య ప్రత్యక్ష, క్రమబద్ధమైన సంభాషణల కోసం ఒక కొత్త యంత్రాంగం కూడా ఏర్పాటు చేసారు. అలాగే, పార్టీ జిల్లా అధ్యక్షులు ఒక నిర్దిష్ట కాలం పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలనే నిర్ణయం కూడా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. సర్దార్ వల్లభాయ్ పటేల్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మధ్య సంబంధం గురించి బిజెపి తప్పుడు కథనాలు వ్యాప్తి చేస్తుందనీ.. వీరిద్దరి మధ్య విభేదాలున్నట్లు ప్రచారం చేస్తున్నారని ఖర్గే ఆరోపించారు. "వాస్తవంలో వీళ్లద్దరూ ఒకే నాణేనికి రెండు వైపులా ఉన్నారు" అని ఖర్గే వ్యాఖ్యానించారు. 140 సంవత్సరాల సుదీర్ఘ సేవ, పోరాట పటిమ గల కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కుట్రలు జరుగుతున్నాయని ఖర్గే అన్నారు. బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ ని లక్ష్యంగా చేసుకుని, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో వారికి ఎటువంటి సహకారం లేదని అనడంపై ఇప్పుడు రాజకీయ వేడి రాజుకుంది. ఇక, కాంగ్రెస్ వర్కంగ్ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడైన రాహుల్‌గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకూ దళిత, ముస్లిం, బ్రాహ్మణ ఓట్ల కోసం పార్టీ కొట్టుమిట్టాడుతుందనీ, అందుకే.. ఓబీసీ ఓటర్లు కాంగ్రెస్‌కు దూరమయ్యారని అన్నారు. దీనికి ఉదాహరణగా ఉత్తరప్రదేశ్‌ని ప్రస్తావించారు. 1991 నుంచి యూపీలో అధికారానికి కాంగ్రెస్ దూరంగా ఉందనీ.. అక్కడ, కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు మాత్రమే మద్దతిస్తుందనే ప్రచారం ప్రత్యర్థులు చేస్తున్నారనీ.. దీన్ని అడ్డుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు.

# విజయవాడలో స్వర్ణకారుడు సాయి ప్రకాష్ రెడ్డి ఏడేళ్ళ కుమారుడితో కలిసి ఆత్మహత్య

**విజయవాడ :** స్వర్ణకారుడు సాయి ప్రకాష్ రెడ్డి ఆత్మహత్య కుమారుడు ఏడు సంవత్సరాల తక్షిల్ రెడ్డి బాలుడికి విషమిచ్చి తాను ఆత్మహత్య చేసుకున్న సంఘటన విజయవాడ రజక వీధిలో చోటు చేసుకుంది. బంగారు పని చేస్తున్న వేమిరెడ్డి సాయి ప్రకాష్ రెడ్డి ఆర్థిక ఇబ్బందుల వలన ఈ సంఘటన జరిగినట్టు తెలుస్తుంది. ఈ సంఘటనపై రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ మాట్లాడుతూ బంగారం రేటు 30% ఈ ఐదు నెలల్లో పెరిగి రాష్ట్రంలో 1,62,000 కుటుంబాలకి 80% పైగా పనులు లేవని రాష్ట్రంలో ఇప్పటికే మడకశిరలో స్వర్ణకారుడు కృష్ఠారి 4 కుటుంబ సభ్యులు ఆత్మహత్య చేసుకుని వారం రోజులు గడవక ముందే మరొక సంఘటన విజయవాడలో జరగడం బాధాకరంగా ఉందని రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ అన్నారు. ఇప్పటికే కుటమి ప్రభుత్వం స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్టు ప్రకటించిందని స్వర్ణకార కుటుంబాలు మనోధైర్యం కల్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ స్వర్ణకార సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

తక్షణమే ఈ కుటుంబాలకి ప్రభుత్వం తరపున సహాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# పి.గన్నవరంలో రెండు వర్గాల కొట్లాట!

**రాజమండ్రి :** మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి రెండు రిజర్వుడు అసెంబ్లీ స్థానాల్లో పోటీచేసి ఘన విజయం సాధించింది జనసేన పార్టీ. అయితే ఈ రెండు నియోజకవర్గాల్లో ప్రస్తుతం ఒకటే రచ్చ సాగుతోంది. పార్టీలో అంతర్గత వర్గ విభేధాలు నివురు గప్పిన నిప్పులా రాజుకుంటున్నాయి. పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలంలో మాత్రం ఒక్కసారిగా బ్లాస్ట్ అయ్యింది. పార్టీలోని రెండు వర్గాలు ఇటీవల కాలంలో బహిరంగంగానే బాహాబాహీలకు దిగ?గా ఈసారి ఏకంగా ఓ కుటుంబంపై దాడులు చేసి తీవ్రంగా గాయపర్చారు. అయితే దీనిపై ముందు నుంచి పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఆచితూచి వ్యవహరిస్తుండగా ఈ అలసత్వంతోనే పార్టీలో ఈపరిస్థతి దాపురించిందని పలువురు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మండిపడుతున్నారట. జనసేన పార్టీ ఆవిర్భవించాక తొలి విజయం రుచి చూపించిన రాజోలు నియోజకవర్గంలో కూడా వర్గపోరు తారాస్థాయికి చేరిందని తెలుస్తోంది. ముందు నుంచి పార్టీలో ఉంటూ కష్టపడ్డవారు దూరం జరగ్గా మొన్నటి వరకు వైసీపీలో చక్రం తిప్పి ఇప్పుడు పార్టీలో చేరి పెత్తనం చెలాయిస్తున్నారని కొందరు జనసేన నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ కూడా ఎమ్మెల్యే కరవమంటే కప్పకు కోసం విడవమంటే పాముకు కోపం అన్న చందంగా దాటవేత ధోరణి స్థానిక ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ వ్యవహరిస్తున్నారంటూ మరికొందరు మండిపడుతున్నారు. ఈనేపథ్యంలోనే గత కొంతకాలంగా పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉంటున్నారు.. ఇటీవలే పి.గన్నవరం నియోజకవర్గంలో నిర్వహించిన పార్టీ నాయకుల సమావేశం రసాభాసగా మారింది. కార్యకర్తలు రెండు వర్గాలుగా విడిపోయి.. మాటల తూటాలు పేల్చుకున్నారు. ఇదంతా ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సమక్షంలోనే జరగడం చర్చనీయాంశమైంది. అంబాజీపేట మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల నియామకంపై చర్చించేదుకు అంబాజీపేట, అయినవిల్లి మండలాలకు చెందిన టిడిపి, జనసేన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమావేశం అయ్యారు.

అయినవిల్లి పార్టీ అధ్యక్షుడు పోలిశెట్టి రాజేష్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే ఇదే మండలానికి చెందిన తోలేటి ఉమా, పోలిశెట్టి రాజేష్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.. దీంతో ఆదివారం అర్ధరాత్రి రాజేష్ తన కుటుంబ సభ్యులు, అనుచరులతో కలిసి ఉమా ఇంట్లోకి మారణాయుధాలతో ప్రవేశించి ఉమాతో పాటు అడ్డువచ్చిన ఆ ఇంట్లో. మహిళలపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఉమా తల పగిలిపోగా, మహిళలకు గాయాలయ్యాయి. బాధితుల్ని వైద్యం కోసం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఉమా అనుచరులు కూడా రాజేష్‌కు చెందిన కారుపై దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. రాజేష్ ఆయన అనుచరులపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు పోలీసులు. రాజేష్ కుటుంబికులు ఇచ్చిన ఫిర్యాదుపై ఉమ, అతని వర్గీయులపై మరో కేసు నమోద?ంది. అయితే ఇదంతా జరగడానికి ఎమ్మెల్యే నాన్చుడు ధోరణి, వర్గ విభేదాలపై కఠిన చర్యలు తీసుకోకపోవడమే కారణమని జనసేన పార్టీలోని సామాన్యకార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..జనసేన పార్టీలో పిఠాపురం నియోజకవర్గంలో ఎంత కీలకమో.. రాజోలు నియోజకవర్గం కూడా అంతే కీలకం.. ఎందుకంటే అక్కడ జనసేన పార్టీ రెండోసారి ఘన విజయం సొంతం చేసుకుంది. అయితే ఇక్కడ వర్గ విభేధాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. పార్టీ అధిష్టానం జనసేన పార్టీ అభ్యర్థిగా దేవా వర ప్రసాద్‌ను ప్రకటించిన నాటి నుంచి ఆయన గెలుపు వరకు కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలు ప్రస్తుతం ఆయన వెంట లేకపోవడం స్థానికంగా పెద్ద చర్చ జరుగుతోంది. పార్టీ గెలుపులో కీలకంగా వ్యవహరించిన ఎన్ ఆర్ ఐ యనుమల వెంకటపతిరాజు ముందు నుంచి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తుండగా ప్రస్తుతం ఆయన ఎమ్మెల్యే తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో వైసీపీలో పనిచేసిన వారినే ఎమ్మెల్యే వెంట పెట్టుకుని తిప్పుకుంటున్నారన్న బాధ చాలా మంది జనసైనికుల్లో కనిపిస్తోందంటున్నారు. అయితే ఇటీవలే యనుమల వెంకటపతిరాజు సోషల్ మీడియాలో చేసిన పోస్టు తీవ్ర దుమారాన్ని రేపుతోంది. తాను ఇండియా వస్తే తనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ తప్పుడు కేసు బనాయించి తనను ఇబ్బంది పెట్టాలని ఎమ్మెల్యే చూస్తున్నారని ఆయన చెప్పకురావడంతో మరింత చర్చనీయాంశం అయ్యింది..రాజోలులో సామాజిక కార్యకర్తగా యనుమల వెంకటపతిరాజుకు మంచి పేరుంది. ఇది పార్టీకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని చాలా మంది బాహాటంగా చెప్పుకుంటున్నారు. మొత్తం మీద అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పోటీచేసి గెలిచిన పి.గన్నవరం, రాజోలు నియోజకవర్గాల్లో మాత్రం వర్గ విభేదాలు ఒక్కొక్కటి బయటపడుతున్నాయి.

# జగన్ ఎందుకో..అలా

**కడప :** అంత రచ్చ అయింది. ఎస్పైతో మాటలు అనిపించుకోవాల్సి వచ్చింది. పోలీస్ అధికారుల సంఘంతో మాటలు పడాల్సి వచ్చింది. అయినా.. మాజీ సీఎం తగ్గేదేలే అంటున్నారు. నాలుగో సింహాలను గిల్లడం ఆపట్లేదు. రాప్తాడు కామెంట్ల కలకలం కొనసాగుతుండగానే.. లేటెస్ట్‌గా కర్నూలు పార్టీ శ్రేణుల మీటింగ్‌తో మరోసారి కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు. పోలీసులను కూటమి ప్రభుత్వం వాచ్‌మెన్ల కంటే ఘోరంగా వాడుకుంటోందని అన్నారు.జగన్ కావాలనే రచ్చ కంటిన్యూ చేస్తున్నారా? పోలీసులను అంటే ఏమొస్తుంది? బట్టలూడదీస్తా, ఉద్యోగాలు తీసేస్తా.. అని బెదిరించాల్సిన అవసరం ఏమొచ్చింది? సీఎంగా చేసిన నేత.. ఓ ఎస్పైని టార్గెట్ చేసి తన స్థాయిని తానే తగ్గించుకున్నారా? వాచ్‌మెన్లు అని ఆ మంటను అలానే రగిలిస్తున్నారా? ఇదంతా జగన్ కావాలనే చేస్తున్నారా? ఆయన మాటల వెనుక వ్యూహం దాగుందా? ఇలా రకరకాల చర్చ నడుస్తోంది.జగన్ హయాంలో ఐపీఎస్ ఆఫీసర్ ఏబీ వెంకటేశ్వరరావును ఎంతగా వేధించారో అందరికీ తెలిసిందే. ఆనాటి చంద్రబాబు పాలనలో ఐబీ చీఫ్‌గా ఉన్నారనే కక్ష్యతో.. అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ.. ఆ ఐదేళ్లు ఖాకీ యూనిఫాం వేసుకోనీయకుండా టార్చర్ చేశారు. జీతం కూడా రాకుండా కట్టడి చేశారు. కోర్టు తీర్పులనూ కేర్ చేయలేదు. ఏబీవీ మాత్రం తన పోరాటం ఆపలేదు. సుప్రీంకోర్టు చుట్టూ తిరిగి.. గౌరవంగా రిటైర్ అయ్యారు. జగన్ తీరుపై ఆనాడే డిపార్ట్‌మెంట్లో, ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వచ్చిందిఅటు.. దుందుడుకు స్వభావం ఉన్న గోరంట్ల మాధవ్‌ను ఎంపీగా చేసి ఐదేళ్లు ఆయనకు అండగా నిలిచారు. బూతు వీడియోలు వైరల్ అయినా పట్టించుకోలేదు. అటు, రఘురామ కస్టోడియల్ టార్చర్ ఎపిసోడ్‌లో సీఐడీ చీఫ్ సునీల్ కుమార్‌ను బాగా వాడేసుకున్నారని అంటారు. ముంబై హీరోయిన్‌ను వేధించిన కేసులో ముగ్గురు పోలీస్ అధికారులను బలిపశువులను చేశారని చెబుతారు.

ఐపీఎస్ సీతారామాంజనేయరెడ్డి అయితే అప్పుడూ ఇప్పుడూ పూర్తిగా జగన్ మనిషే అంటారు. డిపార్ట్‌మెంట్‌ను జగన్ వాడుకున్నట్టు మరెవరూ మిస్ యూజ్ చేయలేదని చెబుతుంటారు. అలాంటి జగనే.. ఇప్పుడు పోలీసుల బట్టలూడదీస్తా అని.. వారిని వాచ్‌మెన్లుగా చూస్తు?న్నారని అనడం విచిత్రంగా ఉందని టీడీపీ మండిపడుతోంది. ఖ4 సుపరిపాలన నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే.. పోలీసుల్లో అభద్రతా భావం తీసుకొచ్చేందుకే.. జగన్ ఇలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అనుమానిస్తు?న్నారు తెలుగు తమ్ముళ్లు.

# పట్టణాల్లో పెరిగిన ఆస్తి పన్ను

**కాకినాడ :** ఆంధ్రప్రదేశ్ పట్టణాలలో ఆస్తి (ఇంటి) పన్నులు పెరగడం వల్ల ప్రజలపై రూ. 320 కోట్లకు పైగా భారం పడుతోందని పట్టణ పౌర సమాఖ్య ఆరోపించింది. గత ఐదు సంవత్సరాలలో 100% పన్ను భారం పెరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని వైసీపీ సర్కార్ ప్రవేశపెట్టిందని, పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్ను పెంచబోమని మాట ఇచ్చి, కూటమి ప్రభుత్వం తప్పిందని ఆరోపించారు.ఏపీలో మరోసారి గుట్టు చప్పుడు కాకుండా పన్ను పెంచారని, ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా పన్ను పెంపు రద్దు చేయాలని, ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానం చట్టం, జీవో రద్దు చేయాలని, ఆస్తి పన్ను పెంపుపై రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడతామని పట్టణ పౌర సమాఖ్య హెచ్చరించింది.2025బి 26 సంవత్సరాలకు సంబంధించి రాష్ట్రంలోని అన్ని నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీలలో ఆస్తి( ఇంటి) పన్నును గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వం పెంచిందని, గత సంవత్సరంతో పోల్చితే 15%, 2020బి21 సంవత్సరంతో పోలిస్తే 30% ఇంటి పన్ను పెరిగిందని పౌర సమాఖ్య కన్వీనర్ బాబురావు వివరించారు. దీనివలన 320 కోట్ల రూపాయల భారం గృహ యజమానులపై పడుతుందని, 2020వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి నాటి వైసిపి ప్రభుత్వం అద్దె విలువ ఆధారిత పన్ను విధానం స్థానంలో ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని ప్రవేశపెట్టిందని ఆరోపించారుప్రజలు వ్యతిరేకించినా చట్ట సవరణ చేసిందని, దానికనుగుణంగా జీవో 198 విడుదల చేసిందని ప్రతి సంవత్సరం 15% పన్ను పెంచే విధంగా ఆదేశాలు ఇచ్చారని ఆరోపించారు. 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం 15% పన్ను పెంచుతూ వచ్చారని, దానిపై పౌర సంఘాలు ఎన్నో ఆందోళనలు చేసినా గత ప్రభుత్వం లెక్క చేయలేదన్నారు.ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్నులు పెంచబోమని హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో పేర్కొన్నారని, 2024-25 సంవత్సరంలో కూడా పన్ను పెంపు కొనసాగిందని, 2024 ఏప్రిల్ నుండే పన్నులు పెరిగినందున, ఆ సంవత్సరం తగ్గించలేకపోయామని కూటమి ప్రజాప్రతినిధులు ప్రకటించారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం పన్నుల పెంపుదల ఉండదని ప్రజలందరూ భావించారని, కానీ 2025 బి26 ఆర్థిక సంవత్సరానికి గుట్టు చప్పుడు కాకుండా పన్నులు పెంచడం శోచనీయమన్నారు.ఆన్ లైన్ లో పన్ను పెంచుతూ డిమాండ్ రూపొందించారని కూటమి ప్రభుత్వం మాట తప్పిందని, ప్రజలకు నమ్మకద్రోహం చేసిందని ఆరోపించారు.

రాష్ట్రంలో ప్రజలు భారాలు మోయలేని స్థితిలో ఉన్నారని, భారాలు వేయబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ప్రకటించారు. కానీ దానికి భిన్నంగా ఒకేసారి 320 కోట్ల రూపాయల భారం వేయటం గర్హనీయమ్నారు.2020-21 సంవత్సరంతో పోలిస్తే ఇప్పటికీ 100% పన్నులు పెరిగాయి. గతంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే పన్ను పెంపుదల ఉండేది. కానీ 5 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం పన్నులు పెంచడం దుర్మార్గమన్నారు. ప్రతి సంవత్సరం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ విలువల కొరకు భూముల విలువలను ప్రభుత్వం పెంచుతున్నది. దీని ఆధారంగా ఇంటి పన్నులు నిరంతరం పెరుగుతూనే ఉంటాయి. ఈ పన్నుల పెంపు భారం గృహ యజమానులపైనే కాకుండా పరోక్షంగా అద్దెదారులపై కూడా పడుతుందన్నారు.మరోవైపు కొత్తగా ఇళ్ళు, భవనాలు నిర్మించుకునేవారు, గదులు అదనంగా కట్టుకునే వారిపై పూర్తి ఆస్తి విలువ ఆధారంగా ఇంటి పన్ను వేస్తున్నారు. సవరిస్తున్నారు. దీంతో మరింత భారం పడుతున్నదన్నారు.ప్లాన్ ప్రకారం ఇళ్ల నిర్మాణాలు జరగలేదని, అదనపు కట్టడాలు నిర్మాణం జరిగాయని పేరు చెప్పి,ఃఖీూ లో రెగ్యులరైజ్ అయిన వాటిని అక్రమ కట్టడాలుగా గుర్తించి ఇంకా అదనంగా 50% పన్ను వేస్తున్నారు. ఈ రూపంలో 100 % నుండి 500% వరకు కొన్ని పట్టణాల్లో కొంతమందికి పన్నులు పెరిగాయన్నారు.పన్ను చెల్లింపు ఒక నెల ఆలస్యమైనా 24 శాతం వడ్డీ.. పెనాల్టీ రూపంలో వసూలు చేయటం అన్యాయమని 30 శాతం వరకు ఇంటి పన్ను పెంచి ఈ నెలాఖరు లోపల పన్ను చెల్లిస్తే ఐదు శాతం రాయితీ ఇస్తామని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వటం మోసపూరితమని ఆరోపించారు.

పన్ను పెంచిన విషయం మరుగుపరిచి ,ఐదు శాతం రాయితీ గురించి చెప్పటం వంచించటమేనని పన్నులు పెరిగాయని గుర్తించాలనన్నారు.తక్షణమే ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని పెంచిన పన్ను రద్దు చేయాలి. విలువ ఆధారిత ఇంటి పన్ను విధానం పూర్తిగా చట్టం 44/2020, జీవో 198 రద్దు చేయాలి. హామీ నిలబెట్టుకోవాలని, పలు పట్టణాల్లో గత నాలుగైదు ఏళ్లలో అడ్డగోలుగా పెంచిన

# ఆ ముగ్గురి మౌనం...దేనికి సమాధానం

**శ్రీకాకుళం :** ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా వైసీపీలో ఆ ముగ్గురు అన్నీ తామే అన్నట్లు వ్యవహరించారు. దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న ఆ ముగ్గురు సీనియర్లు పార్టీ అధికారంలో ఉన్నంత కాలం గట్టిగానే చక్రం తిప్పారు. రాజకీయాల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న ఆ దిగ్గజాలు గత ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇంటి గడప దాటకపోతుండటం చర్చనీయాంశంగా మారింది. సడన్‌గా ధర్మాన సోదరులు, తమ్మినేని సీతారాంకి అంత రాజకీయ వైరాగ్యం ఎందుకొచ్చింది?.ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి. పార్టీలు గెలుస్తాయి, ఓడిపోతాయి. ఒకప్పుడు పరాజయం పాలైన పార్టీల నేతలు పవర్‌లోకి రావడానికి పట్టుదలతో పావులు కదిపేవారు. కానీ ప్రస్తుతం రాజకీయాలు బాగా మారిపోయాయి. రాజకీయనాయకులు అధికారంలో ఉంటే ఒకలాగా.. లేకపోతే మరోలాగా వ్యవహరిస్తున్నారు . అధికారంలో ఉన్నప్పుడు అన్నిభోగాలు అనుభవించిన నాయకులు అధికారం లేకపోయేసరికి ప్రజలకు, పార్టీ శ్రేణులకు ముఖం చాటేసి తిరుగుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో వైసీపీ నేతల పరిస్థితి అదే విధంగా తయారైంది.2019 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాలలో తొమ్మిది నియోజకవర్గాలను వైసీపీ కైవసం చేసుకుంది. అధికారం చెలాయించిన వైసీపీలో ఎక్కడ చూసినా అన్నీ తామే అనేలా వ్యవహరించిన సిక్కోలు జిల్లా బడా నేతలు .. మొన్నటి ఎన్నికలో ఓడిపోయేసరికి ఒక్కసారిగా.. పిన్‌డ్రాప్ సైలెన్స్ మెయిన్‌టెయిన్ చేస్తున్నారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ ముఖ్యమంత్రి హోదాలో జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు నియోజకవర్గంతో తేడా లేకుండా ఆ బడా నేతలే అయనకి కుడి పక్క. ఎడమ పక్క దర్శనమిచ్చేవారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభంజనంలో వైసీపీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో తుడిచి పెట్టుకుపోయింది.అప్పటి దాకా రాజసం వెలగబెట్టిన మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్, సిదిరి అప్పలరాజులతో పాటు అప్పట్లో స్పీకర్‌గా పనిచేసిన తమ్మినేని సీతారాంలు ఒక్కాసారిగా సైలెంట్ అయిపోయారు. అసలు రాజకీయాల్లో ఉన్నారా? లేదా ? అన్నట్లు వ్యవహరిస్తున్నారు. దాంతో బలం అనుకున్నవారే బలహీనులుగా మారారనీటూ సొంత పార్టీ వారే పెదవి విరుస్తున్నారు. ఆశలు పెట్టుకున్న నేతలే పార్టీకి భారంగా మారుతున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు. పార్టీ కోసం వారు పనిచేయరు ..ఇంకెవరినీ పనిచేయనీయడం లేదని తెగ ఫీల్ అయిపోతున్నారు.నాడు వైసిపి అధికారంలో ఉండగా పదవులు అనుభవించిన నేతలే , నేడు పార్టీ కష్టకాలంలో దూరంగా ఉండటం తీవ్ర విమర్శల పాలవుతోంది. శ్రీకాకుళం జిల్లా రాజకీయాలలో ఉద్దండులుగా పేరున్న ధర్మాన సోదరులు , తమ్మినేని సీతారాం.. ఈ ముగ్గురు వైసిపికి బలం. సామాజికంగా , ఆర్థికంగా బలమైన పునాదులు ఉన్న నేతలు. ఎన్నో దశాబ్దాలుగా రాజకీయాలు నెరుపుతూ వస్తున్నారు. ఎన్నో ఆటుపోట్లు చవి చూసారు. ఐతే 2024 సార్వత్రిక ఎన్నికల తరువాత మాత్రం ఈ ముగ్గురు నేతలు వైసీపీని పట్టించుకోవడమే మానేశారంట.మరీ ముఖ్యంగా మాజీ మంత్రి ధర్మాన ప్రసాధరావు అసలు రాజకీయాలకే దూరంగా ఉంటున్నారు. కనీసం పార్టీ లీడర్స్‌కు కూడా అందుబాటులో ఉండటం లేదంట . ధర్మాన ప్రసాధరావు తిరిగి పొలిటికల్ గా యాక్టివ్ అవుతారో లేదో కూడా తెలియదు అంటున్నారు ఆయన అనుచరులు . తన మనసులో ఏం ఉందో బయటకు చెప్పడం లేదంట ధర్మాన ప్రసాదరావు. గత ప్రభుత్వంలో కీలక రెవెన్యూ శాఖ ను నిర్వహించారు. ఎన్నికల సమయంలో నిర్వేదంతో మాటాడిన ధర్మాన , రాజకీయాలలో కొనసాగాలని లేదని వైరాగ్యం ప్రదర్శించారు. దానికి తగ్గట్లే కూటమి ప్రభుత్వం వచ్చాక పల్లెత్తు మాటాడటం లేదు.మరో వైపు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సైతం పొలిటికల్ మీటింగ్స్ కు , కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. కోద్ది రోజుల క్రింతం మీడియా ముందుకు వచ్చిన తమ్మినేని కుటుంబంలో ఆరోగ్యపరమైన ఇష్యూల కారణంగా దూరంగా ఉంటున్నానని తెలిపారు. దీంతో కొంత క్లారిటీ ఇచ్చినట్లు అయినా , ఆయన ప్రాతినిధ్యం వహించిన ఆమదాలవలస నియెజకవర్గం వైసీపీ ఇంచార్జ్ పదవి చింతాడ రవికుమార్ కు కట్టబెట్టడంతో తమ్మినేని అధిష్టానం పెద్దలపై కినుక వహించారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.మరో కీలకనేత వైసిపి ఆవిర్భావం నుంచీ పార్టీలో ఉంటూ అధినేత జగన్ కు నమ్మిన బంటుగా పేరుపడ్డ ధర్మాన కృష్ణదాస్ . వైసీపీ అధికారంలో ఉండగా డిప్యూటి సిఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం ఆయన్ని జగన్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించారు. అయితే వైసిపి అధినాయకత్వం పిలుపునిచ్చే కార్యక్రమాలను ఏదో చేసాం అంటే చేసాం అన్నట్లు ధర్మాన కృష్ణదాస తూతూ మంత్రంగా కానిచ్చేస్తున్నారంట. జిల్లా కేంద్రంలో పార్టీకి కనీసం నిలువ నీడలేదంట. గతంలో రెండు మూడు చోట్ల ఆఫీసులు నిర్వహించిన వైసిపికి ఇప్పుడు శ్రీకాకుళంలో కార్యాలయమే లేకుండా పోయింది.కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక వైసీపీ మార్క్ కార్యక్రమం ఒక్కటంటే ఒక్కటి కూడ నిర్వహించలేదంట జిల్లాలో . వైసిసి కార్యకర్తలపై దాడులు జరుగుతున్నా పట్టించుకునే నాధుడు లేడంటూ ఆవేదన చెందుతున్నారు ద్వితీయ శ్రేణి నేతలు. ధర్మాన కృష్ణదాస్ పార్టీకి లాయల్ అంటూ మాటాడటం మినహా , పార్టీ బలోపేతానికి చేసింది శూన్యం అంటున్నారు సొంతపార్టీ నేతలు. ఇలా ఈ ముగ్గురు కీలక నేతలు గడప దాటకపోవడంతో క్యాడర్ నిరుత్సాహానికి గురౌతున్నారటఅధికారంలో ఉన్నప్పుడు అంతా తామే అన్నట్లు వ్యవహరించిన ఈ సీనియర్ నేతలు , నేడు పార్టీ ఇబ్బందులలో ఉండగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్లడం ఏంటని కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వయోభారం, ఆరోగ్య సమస్యలతో రాజకీయాలు వద్దనుకుంటే రిటైర్‌మెంట్ ప్రకటించాలని.. అప్పుడు పార్టీకి కొత్త నాయకత్వం దొరుకుతుందని క్యాడర్ అభిప్రాయపడుతోంది. అంతే కాని ఏదీ చెప్పకుండా, సైలెంట్‌గా ఉండిపోతే తమ పరిస్థితి ఏంటని కార్యకర్తలు మండిపడుతున్నారు.

## జ్యోతి బా ఫూలే దార్శనికత కలిగిన
# సామాజిక సంస్కర్త

**వనపర్తి** ఏప్రిల్ 11, 1827న మహారాష్ట్రలో జన్మించిన జ్యోతిబాఫూలే భారతదేశంలో కుల వివక్షతను, మహిళా విద్యాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే ఆయన సేవలను మననం చేసుకున్నారు. ఆయన తన జీవితాన్ని విద్య మరియు అణగారిన వర్గాల అభ్యున్నతికి, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం అంకితం చేశారని ఆయన భావితరాల అభ్యున్నతి కోసం చూపిన మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఎమ్మెల్యే సూచించారు.సమాజాన్ని పీడిస్తున్న చెడులపై పోరాడటానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఆయన 63 సంవత్సరాల వయస్సులో మహాత్మా అనే బిరుదును జ్యోతిరావుఫూలేకు అందజేశారని ఎమ్మెల్యే వివరించారు.

# వై.ఎస్.భారతి పై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు

**కనిగిరి** వైయస్ఆర్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి భారతిని ఉద్దేశించి ఐ-టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సమంజసం కాదని కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు.కనిగిరి స్థానిక పార్టీ కార్యాలయంలో ఇంచార్జి దద్దాల నారాయణ మాట్లాడుతూ కావాలనే కొందరు వ్యక్తులు ఇలాంటి వ్యాఖ్యలు చేసే విధంగా వెనుక ఉండి ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.వీడియో చిత్రీకరించిన పాయింట్ బ్లాక్ టీవీతో పాటుగా ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి, ఐ-టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ ఒక ప్రణాళిక ప్రకారమే ఇలాంటి దిగజారి వ్యాఖ్యలు చేశారని వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.మహిళలపై

# సజ్జల స్థానంలో సతీష్ రెడ్డి

**గుంటూరు :** వైసీపీలో సజ్జల రామకృష్ణారెడ్డి శకం ముగిసిందా..? అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఒకవైపు పార్టీలో మరోవైపు ప్రభుత్వంలో సజ్జల కీలకంగా వ్యవహరించారు. జగన్ కంటే కూడా పార్టీ నేతలు ఆయనకే ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ప్రభుత్వ నిర్ణయాలను కూడా సజ్జల రామకృష్ణారెడ్డి సాధించిన సందర్భాలు ఉన్నాయి. కీలక నాయకులను పార్టీకి దూరం చేసిన వారిలో సజ్జల ముందు వరుసలో ఉంటారు.వైసీపీలో అత్యంత కీలక నేతగా చెప్పే విజయసాయిరెడ్డి రాజకీయాల నుంచి తప్పుకోవడానికి రామకృష్ణారెడ్డి కారణమనే అభిప్రాయం కూడా జనాల్లో ఉంది. అయితే ఇప్పుడు జగన్ పార్టీని దృష్టిలో పెట్టుకుని రామకృష్ణారెడ్డిని పార్టీకి దూరంగా ఉంచాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కొంతమంది కీలక నేతల ఫిర్యాదులు కూడా జగన్ వద్దకు రావడంతో అనవసరంగా రిస్క్ చేయవద్దని, ఇప్పటివరకు జరిగిన నష్టం చాలని జగన్ భావిస్తున్నట్లు రాజకీయ వర్గాలు అంటున్నాయి. ప్రభుత్వంలో ఉన్న సమయంలో కూడా ఆయనపై జగన్ కు ఎన్నో ఫిర్యాదులు అందాయి.పార్టీ నేతలు అందరూ తన మాటే వినాలి అనే పట్టుదలలో కూడా సజ్జల ఉండేవారు. పలు శాఖల సమీక్ష సమావేశాలు కూడా ఆయన నిర్వహించడం పట్ల పార్టీ కీలక నేతల్లో ఆగ్రహం వ్యక్తం అయింది. ఇక వైసిపి నుంచి కొంత మంది నాయకులు బయటికి వెళ్లిపోవడానికి కూడా ఆయనే కారణమనే భావన సైతం ఉంది.. అయితే ఇప్పుడు పార్టీని ప్రక్షాళన చేయాలని భావిస్తున్న జగన్.. సజ్జల విషయంలో కాస్త కఠినంగానే వ్యవహరించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం రామకృష్ణారెడ్డి వైసీపీలో సమన్వయ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.ఆ బాధ్యతలనుంచి ఆయనను పక్కన పెట్టేందుకు జగన్ సిద్ధమయ్యారు. అలాగే సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు భార్గవ్ రెడ్డి కూడా పార్టీలో సోషల్ మీడియా వ్యవహారాలను చూస్తున్నారు. ఆయన కారణంగా కూడా పార్టీలో ఎక్కువ నష్టమే జరిగింది అనే భావన ఉంది. దీనితో తండ్రీ కొడుకులను పక్కన పెట్టేందుకు జగన్ రెడీ అయిపోయారని రాజకీయ వర్గాలు అంటున్నాయి. సమన్వయ బాధ్యతలను పులివెందుల నియోజకవర్గానికి చెందిన సతీష్ రెడ్డికి అప్పగించాలని జగన్ భావిస్తున్నట్లు వైసీపీలో ప్రచారం మొదలైంది.ఆయనకు సౌమ్యుడుగా గుర్తింపు ఉంది. ప్రస్తుతం పులివెందుల నియోజకవర్గం బాధ్యతలను ఆయనే చూస్తున్నారు. గతంలో టిడిపిలో ఉన్న సతీష్ రెడ్డి.. జగన్ పై పోటీ కూడా చేశారు. 2019లో టిడిపి ఓటమి తర్వాత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సతీష్ రెడ్డి పార్టీ మారారు. జగన్ కూడా అప్పటినుంచి సతీష్ రెడ్డికి అత్యంత ప్రాధాన్యతిస్తూ వచ్చారు.. ఇక పార్టీకి విధేయుడుగా ఆయనకు పులివెందుల నియోజకవర్గంలో పేరు ఉంది. దీంతో పులివెందుల నియోజకవర్గానికి ఆయనను పరిమితం చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ సమన్వయ బాధ్యతలను అప్పగించాలని జగన్ నిర్ణయించారు.పార్టీ కీలక నేతలతో కూడా ఆయనకు మంచి సంబంధాలు ఉండటంతో ఇది భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి ఉపయోగపడుతుందని కూడా జగన్ భావిస్తున్నట్లు సమాచారం. అలాగే పార్టీకి దూరంగా ఉన్న నేతలను కూడా దగ్గర చేయగలిగే సామర్థ్యం సతీష్ రెడ్డి ఉందని జగన్ బలంగా నమ్ముతున్నారట. అందుకే ఆయనకు సమన్వయ బాధ్యతలను అప్పగించి పార్టీని గాడిలో పెట్టాలని పార్టీ అధిష్టానం భావిస్తుంది.వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డి పెద్దగా మీడియా ముందుకు రావడం లేదు. అందుకే సతీష్ రెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించాలని జగన్ పట్టదలగా ఉన్నారట. వైసీపీ అధికారం కోల్పోయిన సరే సతీష్ రెడ్డి మీడియాలో కనబడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై కూడా ఆయన దూకుడుగానే వ్యాఖ్యలు చేస్తున్నారు. దానికి తోడు ఆయనపై ఎటువంటి కేసులు లేవు. ప్రస్తుతం సజ్జల కేసుల భయంతో బయటకు రాలేక ఇబ్బంది పడుతున్నారు. అందుకే సతీష్ రెడ్డిని పార్టీలో ప్రోత్సహించాలని జగన్ భావిస్తున్నట్లు సమాచారం.

# పవన్ స్ట్రాటజీతో జగన్‌కు ఇబ్బందులు తప్పవా

**విజయవాడ :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీని నియోజకవర్గాల్లో బలోపేతం చేయడం మీద కంటే ఎక్కువగా వ్యూహాలపైనే ఆధారపడుతున్నట్లుంది. అధికారంలోకి రాకముందు, వచ్చిన తర్వాత కూడా పవన్ కల్యాణ్ నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయడం, ప్రతి నియోజకవర్గంలో జనసేన ఇన్ ఛార్జులను నియమించకపోవడం వంటివి చేయకపోవడం కూడా వ్యూహంలో భాగమేనని అంటున్నారు. తక్కువ స్థానాలు తీసుకుని అయినా హండ్రెడ్ పర్సెట్ స్ట్రయిక్ రేటును సాధించడమే లక్ష్యంగా ఆయన పనిచేయాలనుకుంటున్నారు. మరొక వైపు చంద్రబాబు నాయుడుతోనూ, ఢిల్లీలోని బీజేపీ పెద్దలతో సయోధ్యగా ఉంటూనే ముందు అనుభవం సంపాదించుకోవాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లుంది.అందుకే అవకాశం ఉన్నప్పుడల్లా చంద్రబాబును తన మాటలతో ఆకాశానికి ఎత్తుతున్నారు. చంద్రబాబు నాయుడు పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలని చెబుతూ టీడీపీ కార్యకర్తలతో పాటు కమ్మ సామాజికవర్గం ఓటర్లకు కూడా పవన్ కల్యాణ్ దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తుంది. అదే సమయంలో పవన్ కల్యాణ్ నిరంతరం ప్రజల పక్షాన నిలబడతారన్న పేరును ఇప్పటికే తెచ్చుకున్నారు. ప్రధానంగా గిరిజనుల ఓట్లను ఆయన కొల్లగొట్టేందుకు సిద్ధమయ్యారు. ముఖ్యంగా ఎస్టీ నియోజకవర్గాల్లో వైసీపీ నేటికీ బలంగా ఉంది. అలాంటి చోట తాను తరుచూ పర్యటిస్తూ ఆ గ్రామాల్లో రహదారులను నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.పవన్ చేస్తున్న ఈ ప్రయత్నాలతో ఎస్టీ నియోజకవర్గాలు కూటమి పార్టీలకు చేరువయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కూటమి పార్టీల్లోనూ ఎస్టీ నియోజకవర్గాల్లో జనసేన ఈసారి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తుంది. అందుకే పవన్ కల్యాణ్ తరచూ అరకుతో పాటు అనేక ఏజెన్సీ ఏరియాల్లో పర్యటిస్తూ గిరిజనులతో మమేకం అవుతున్నారు. ఒక్కసారి వారు పార్టీకి కనెక్ట్ అయ్యారంటే ఇక దూరం కారన్న నమ్మకంతో పవన్ కల్యాణ్ ఉన్నారు. ఎస్టీ నియోజకవర్గాల్లో పట్టు సంపాదిస్తే జగన్ ను ఒక వర్గాన్ని దూరం చేసినట్లే అవుతుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. ఎటూ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జనసేన బలంగా ఉన్న నేపథ్యంలో ఎస్టీ నియోజకవర్గాల్లోనే ఆయన ఫోకస్ పెట్టినట్టు కనిపిస్తుంది.దీంతో పాటు వచ్చే ఎన్నికల్లోనూ కూటమి కలసి పోటీ చేయాలని ఆయన భావిస్తున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీలు కలసి పోటీ చేసి ఈసారి అధిక సీట్లు సంపాదించుకోగలిగితే కేంద్రంలోనూ తాను కీలకంగా మారే అవకాశముందని పవన్ కల్యాణ్ అంచనా వేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వంతో ఎటూ తనకు మంచి సంబంధాలు ఉన్నాయి కాబట్టి రాష్ట్రానికి మేలు చేయవచ్చన్న ఆలోచనలో జనసేనాని ఉన్నారు. ఎస్సీ నియోజకవర్గాలపైన కూడా త్వరలోనే పవన్ కల్యాణ్ దృష్టి పెట్టే అవకాశముందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తం మీద పవన్ కల్యాణ్ తాను ఒంటరిగా పర్యటిస్తూనే రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడానికి ఆయన ప్రయత్నిస్తున్నట్లు కనపడుతుంది.

# ఇంకా ఆ ఫీలింగేనా...

**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇంకా మారాల్సి ఉంది. గత ఐదేళ్లలో తాను చేసిన తప్పులను ఆయన సమీక్షించుకోవాల్సి ఉంది. ప్రధానంగా జగన్ అధికారంలో లేనప్పుడు అందుబాటులో ఉన్నట్లే అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎమ్మెల్యేలకు, ముఖ్య కార్యకర్తలకు చేరువగా ఉండాల్సిన అవసరం ఉంది. గత ఐదేళ్లలో ఎమ్మెల్యేలను చివరకు మంత్రులను కూడా ఆయన కలవలేదు. కనీసం తమ నియోజకవర్గాల సమస్యలను చెప్పుకునేందుకు కూడా ఆయన అవకాశం ఇవ్వలేదు. అంతా ముఖ్యమంత్రి కార్యాలయం మాత్రమే ఎమ్మెల్యేలు, మంత్రులతో డీల్ చేసింది. నాడు ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి చెప్పిన ఫీడ్ బ్యాక్ ను మాత్రమే జగన్ పరిగణనలోకి తీసుకున్నారు.అంతే తప్పించి పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తలను, నేతలను పట్టించుకోలేదు. కనీసం 2014 నుంచి 2019 ఎన్నికల వరకూ పార్టీ కోసం ఆర్థికంగా నష్టపోయిన వారిని కూడా జగన్ గుర్తించలేదు. వారు తీవ్రంగా నష్టపోయారని తెలుసు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసు. కానీ వారిని ఆదుకునే ఏ ఒక్క కార్యక్రమాన్ని కూడా జగన్ చేపట్టలేకపోయారు. జిల్లాలకు వెళ్లినా ఎమ్మెల్యేలు కలిసినా పెద్దగా వారితో మాట్లాడింది లేదు. ముఖ్యమైన కార్యకర్తలు, నేతలను కూడా దూరంగా ఉంచారు. ఐదేళ్ల పాటు వారు ఉన్నారని కూడా జగన్ గుర్తించలేదు.

దీంతో మొన్నటి ఎన్నికల్లో తమ పవరేంటో కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నేతలు జగన్ కు రుచి చూపించారు.తాము జగన్ పై అభిమానంతో కులాలను పక్కనపెట్టి పదవులు రాకపోయినా తాము ఇబ్బందులు పడలేదని, కానీ తమను పట్టించుకోకపోవడమే బాధించిందని కార్యకర్తలు చెబుతున్నారు. ఎన్నికలకు ముందు వైసీపీ సోషల్ మీడియా కూడా బలహీనం కావడం కూడా నాటి జగన్ ఓటమికి ఒక కారణంగా చెబుతారు. అంతా ఐప్యాక్ టీం మీద ఆధారపడటం, కోటరీ చుట్టూనే ఆయన తిరుగుతుండటంతో వాస్తవ పరిస్థితులు జగన్ దృష్టికి వెళ్లలేదని, ఎన్ని పథకాలు అమలు చేసినా, ఎన్ని అభివృద్ధి పనులు నియోజకవర్గాల్లో చేసినా చెప్పే వారు లేక గత ఎన్నికల్లో వైసీపీ దారుణంగా దెబ్బతినిందన్న విశ్లేషణలు వెలువడ్డాయి.అదే సమమయంలో జగన్ ఒక్కడే తానే స్టార్ క్యాంపెయినర్ గా వ్యవహరించడం కూడా పార్టీ పరాజయానికి కారణంగా చెబుతారు.

జగన్ ఈసారైనా తాను మారాలి. కార్యకర్తలను చేరదీయాలి. వారి ఆర్థిక అవసరాలు తీర్చలేకపోయినా సరే... కనీసం వారు కోరుకునేది ఒక్క పలకరింపు మాత్రమేనని అంటున్నారు. సెక్యూరిటీ రీజన్ పేరుతో తమను దూరం పెడితే వచ్చే ఎన్నికల్లోనూ పరిస్థితుల్లో మార్పులు రాదని హెచ్చరిస్తున్నారు. ఈసారి అధికారంలోకి వస్తే కార్యకర్తలను పట్టించుకుంటానని, వారికి న్యాయం చేస్తానని చెబుతున్నా మళ్లీ కొందరికే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారన్న విమర్శలు పార్టీలో జోరుగా వినిపిస్తున్నాయి. ఫీడ్ బ్యాక్ ఇవ్వడంలో కార్యకర్తలను మించిన వారు మరొకరు ఉండరు. ఈ విషయం గుర్తుంచుకోపోతే ఈసారి కూడా జగన్ ప్రతిపక్షానికే పరమితం కావాల్సి ఉంటుందన్న హెచ్చరికలు బలంగా వినిపిస్తున్నాయి.

# హాట్ హాట్‌గా తమన్నా..

## మరో స్పెషల్ సాంగ్‌తో వచ్చిన మిల్కీ బ్యూటీ



బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'రైడ్ 2'. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమాకు రాజ్ కుమార్ గుప్తా దర్శకత్వం వహిస్తుండగా.. 2018లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రైడ్ సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రం రాబోతుంది. ఈ చిత్రంలో తమన్నా ఒక ప్రత్యేక గీతంలో (నషా సాంగ్) నటించబోతుంది. తాజాగా దీనికి సంబంధించిన పాటను చిత్రబృందం విడుదల చేసింది. నషా నషా అంటూ ఈ పాట సాగగా.. ఇందులో తమన్నా తన డాన్స్‌తో అలరించింది.ఈ సినిమాలో రితేష్ దేశ్‌ముఖ్, వాణి కపూర్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. పనోరమా స్టూడియోస్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కుమార్ మంగత్ పాఠక్, అభిషేక్ పాఠక్, క్రిషన్ కుమార్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాను సమ్మర్ కానుకగా మే 01న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది.

## మెగాస్టార్ చిరంజీవి చేస్తే తప్పు కానప్పుడు

# మేం చేస్తే తప్పేంటి : యాంకర్ రవి



ఈ మధ్య సెలబ్రిటీలు మతపరమైన చిక్కుల్లో పడుతున్న విషయం తెలిసిందే. లేడి సూపర్ స్టార్ నయనతార నుంచి మొదలుకొని తాజాగా మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ వరకు అందరు ఎదోక విషయంలో మతపరమైన చిక్కుల్లో పడి క్షమాపణలు చెప్పిన వారే ఉన్నారు. అయితే తాజాగా యాంకర్ రవి, సుడిగాలి సుధీర్ వివాదంలో చిక్కుకున్నారు. ఒక టీవీ షోలో భాగంగా వారు చేసిన ఒక స్కిట్ వలన హిందువుల మనోభవాలు దెబ్బతిన్నయంటూ కొందరు మత పెద్దలు వీరిద్దరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు దీంతో దిగొచ్చిన యాంకర్ రవి వారికి క్షమాపణలు తెలిపాడు.ఒక షోలో భాగంగా.. సుడిగాలి సుధీర్‌ని రవి పట్టుకుని నంది విగ్రహం నుంచి చూస్తే శివుడు కనిపిస్తాడని చెప్పగా.. నాకు మాత్రం అమ్మాయి కనిపిస్తుందంటాడు సుధీర్. అయితే ఈ సన్నివేశం చిరంజీవి బావగారు బాగున్నారా చిత్రంలోనిది. ఇందులో నుంచి తీసుకుని రిపీట్ చేశాడు సుధీర్. అయితే ఈ స్కిట్‌పై పలు హిందు సంఘాలు భగ్గుమన్నాయి. మీ స్కిట్ హిందువులను కించపరిచేలా ఉందని.. దేవుల్లతో మీ స్కిట్‌లు ఏంటంటూ యాంకర్ రవితో పాటు సుధీర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశాయి. కొందరు హిందూ ఆర్గనైజేషన్‌కి చెందిన వ్యక్తులు అయితే రవికి కాల్ చేసి మరి తిట్టారు. ఇక స్కిట్‌పై ఆగ్రహావేశాలు వెల్లువెత్తిన నేపథ్యంలో యూట్యూబ్ నుంచి ఆ వీడియోను డిలీట్ చేశారు. తాజాగా ఈ వివాదంపై యాంకర్ రవి క్షమాపణలు చెప్పాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బావగారు బాగున్నారా? మూవీలోని ఆ సీన్ ఇప్పటికీ యూట్యూబ్‌లో ఉంది. ఈ మూవీ వచ్చినప్పుడు చిరంజీవి చేసింది తప్పు అని చెప్పి ఉంటే మళ్లీ ఇలా చేసి ఉండేవాళ్లం కాదు. చిరంజీవి గారికి మేం అభిమానులం. ఆయన సినిమాల్లో ఏం చేస్తే బయట మేం కూడా అదే అనుసరిస్తాం. అయినా మేము ఏ దేవుడినీ కించపరచలేదు. పైగా నందీశ్వరుడిని స్టేజీపైకి తెచ్చినప్పుడు అందరం షూలు కింద విడిచేసి ఈ స్కిట్ చేశాం అంటూ రవి తెలిపాడు. అలాగే మీ మనోభావాలు దెబ్బతిన్నాయని ఆ వీడియోను యూట్యూబ్‌లో నుంచి తీసేశాం. మా వలన ఎవరైన భాదపడితే క్షమాపణలు కోరుతున్నామంటూ రవి చెప్పుకోచ్చాడు.

## జూన్‌లో రానున్న 'కన్నప్ప'



మంచు విష్ణు టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'కన్నప్ప'. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకుడు. ఈ సినిమాలో మోహన్‌లాల్, మోహన్‌బాబు, అక్షయ్‌కుమార్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ వంటి అగ్ర తారలు భాగమవుతున్నారు. ఈ చిత్రాన్ని జూన్ 27న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని, ముఖ్యంగా పాటలు చక్కటి ప్రజాదరణ పొందాయని మేకర్స్ తెలిపారు.ఐఈ సినిమాలో అక్షయ్‌కుమార్, కాజల్ అగర్వాల్ శివపార్వతులుగా కనిపించనున్నారు. ప్రభాస్ రుద్రుడి పాత్రను పోషిస్తున్నారు. భారీ స్థాయిలో ఈ సినిమాను విడుదల చేయబోతున్నామని మంచు విష్ణు తెలిపారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్‌బాబు ఈ చిత్రాన్ని నిర్మించారు.



## సోషల్‌మీడియాలో

# నీచమైన పోస్టులు..

## – ఆగ్రహం వ్యక్తం చేసిన నటి త్రిష



సోషల్ మీడియా వేదికగా విషపూరితమైన పోస్టులు పెట్టేవారిపై తమిళ నటి త్రిష ఆగ్రహం వ్యక్తం చేసింది. అజిత్ నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ మూవీలో హీరోయిన్‌గా నటించింది త్రిష. అయితే ఈ సినిమా విషయంలో త్రిష వ్యక్తిగత జీవితాన్ని లాగి కొందరూ ఆకతాయిలు సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసింది త్రిష.సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. "విషపూరితమైన వ్యక్తులారా, అసలు మీ జీవితం ఎలా ఉంటుంది మీ జీవితంలో బాగా నిద్రపోతారా? సోషల్ మీడియాలో కూర్చొని ఇతరుల గురించి అర్థంలేని విషయాలు పోస్ట్ చేయడం నిజంగా మీకు సంతోషంగా అనిపిస్తుందా. ఇతరుల గురించి నీచమైన పోస్టులు పెట్టే మీతో పక్కనున్న వారికి చాలా ప్రమాదం. గుర్తుతెలియని ఈ పిరికిపందలను చూస్తుంటే బాధగా ఉంది. వీరిని దేవుడే రక్షించాలంటూ." త్రిష రాసుకోచ్చింది.

## మే నెలలో సమంత రెండో వివాహం..

### గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కుటుంబ సభ్యులు

టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ సమంత. చూడ చక్కని అందం, ఆకట్టుకునే అభినయంతో ఎంతో మంది మనసులని దోచుకుంది సమంత. కొన్నాళ్లపాటు ఈ భామ పర్సనల్ లైఫ్, కెరీర్ సజావుగానే సాగిన ఇటీవల మాత్రం కాస్త ట్రాక్ తప్పింది. నాగ చైతన్యతో విడాకులు, మయోసైటిస్ వ్యాధితో సమంత డిప్రెషన్‌లోకి వెళ్లింది. ఇప్పుడిప్పుడే కోలుకుంటుంది. నాగ చైతన్యతో విడాకులు తర్వాత సమంత తెలుగు సినిమాలు చేయడం కూడా తగ్గించేశారు. బాలీవుడ్ సినిమాలు చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నట్టు అర్థమవుతుంది. సమంత హీరోయిన్‌గానే కాకుండా నిర్మాతగా కూడా ప్రయత్నిస్తుంది. సామ్ ఫస్ట్ టైమ్ నిర్మాతగా చేసిన తొలి చిత్రం శుభం టీజర్ ఇటీవల విడుదలై మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. 'త్రాలాలా మూవింగ్ పిక్చ ర్స్' పేరుతో ఆమె సొంత ప్రొడక్షన్ హౌస్ ను స్థాపించి తొలి చిత్రంగా 'శుభం మూవీని ప్రేక్షకుల ముందుకు తెస్తుంది. అయితే గత కొద్ది రోజులుగా సమంత రెండో పెళ్లికి సంబంధించి చాలా వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్ దర్శకుడు రాజు నిడుమోరుతో డేటింగ్ చేస్తోన్నట్టు ప్రచారం జరుగుతోంది.వీరిద్దరు చాలాకాలంగా ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్లి కూడా చేసుకుంటారని అంటున్నారు. తాజా సమాచారం ప్రకారం సమంత, రాజ్‌ల పెళ్లి మేలో ఉంటుందని ఫిలిం నగర్‌లో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే ఇరు కుటుంబ సభ్యులు కూడా వీరి పెళ్లికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని , ఇక పెళ్లి జరగడమే తరువాయి అని అంటున్నారు. మరి ఇందులో ఎంత నిజం ఉందో తెలియదు కాని, ప్రస్తుతం ఈ వార్త ఇంటర్నెట్‌లో కూడా తెగ హల్‌చల్ చేస్తుంది. నాగ చైతన్య ఇప్పటికే శోభితని వివాహం చేసుకొని సంతోషంగా వైవాహిక జీవితం గడుపుతుంది. కాని చైతూ నుండి విడిపోయినప్పటి నుండి సమంత సింగిల్‌గానే ఉంటుంది.

On behalf of Circulated and owned by Vutukuru Venkateswara Sarma, Door No.28/853, Kisan Nagar, Navalak Gardens Post, Dist- Nellore (AP). Printed at Sri Sindhuja Printers, Screens & Graphiscs, Door No.28/853, Kisan Nagar, Navalak Gardens Post, Dist- Nellore (AP). Editor : Vutukuru Venkateswara Sarma, Mob: 9491021199, RNI: APTEL/2012/48884, Email: editorsharpnews@gmail.com